సమావేశము – VI
వాల్యూము – II
నెం. 4

వెల : రూ. 16–00
27 డిసెంబర్, 2016
మంగళవారం,
(శక సం. 1938,
మార్గశిరం – 13)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 17
1. ప్రత్యేక ప్రస్తావనలు
2. వాయిదా తీర్మాన తిరస్కరణ

III. లఘు చర్చ : ... 19
రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడకల గదుల ఇళ్లతోపాటు బలహీన వర్గాల గృహ నిర్మాణం గురించి.

IV. ప్రకటన ... 28

V. లఘు చర్చ (కొనసాగింపు) ... 28

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – తొమ్మిదవ రోజు)

## మంగళవారం, డిసెంబర్ 27, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1478ను సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం. 1620

**కాలుష్యకారక పారిశ్రామిక యూనిట్ల తరలింపు**

ప్రశ్న నెం. 1620(82)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) హైదరాబాదు నగరం లోపల మరియు చుట్టుపక్కల పర్యావరణ కాలుష్యాన్ని కలిగిస్తున్నాయని గుర్తించిన పారిశ్రామిక యూనిట్ల వివరాలేమిటి?

(ఆ) వాటిని మరోచోట ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) టిఎస్‌పిసిబి మొత్తం 1545 యూనిట్లను గుర్తించింది. వీటిలో 385 యూనిట్లు ఇదివరకే ఒఆర్ఆర్ వెలుపల నెలకొని ఉన్నాయి. అందువల్ల, మిగిలిన మొత్తం 1160 యూనిట్లను మాత్రమే తరలించాల్సి ఉంది. వీటిలో రెడ్ కేటగిరి పరిశ్రమలు 803 కాగా ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలు 357.

(ఆ) అవునండీ. 1-3-2013 తేదీగల జీ.ఓ.ఎం.ఎస్.నెం.20 ప్రకారం సదరు యూనిట్లను తరలించాలని ప్రతిపాదించడమయింది.

(ఇ) టిఎస్‌పిసిబి/సిపిసిబి/ఎంఒఇఎఫ్ & సిసి మార్గదర్శకాల ప్రకారం కాలుష్యాన్ని కలిగించే పరిశ్రమలను ఒఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేయడం కోసం సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని మెసర్స్ ఇపిటిఆర్ఐకి అప్పగించడమయింది.

ఒఆర్ఆర్ వెలుపల రెడ్, ఆరెంజ్ కేటగిరీల పరిశ్రమలను ఏర్పాటు చేయడం కోసం 19 సాధ్యమైన భూభాగాలను గుర్తించడమయింది. ఇటువంటి చర్యలతోపాటుగా భూభాగాలలోని అనువైన స్థలాలను ఇపిటిఆర్ఐ సూచిస్తుంది. సాధ్యమైనంత మేరకు రంగాల వారీగా తరలించడమవుతుంది.

శ్రీ కర్నె ప్రభాకర్: (నామినేటెడ్) అధ్యక్షా, పరిశ్రమలను అవుటర్ రింగ్‌రోడ్డుకు తరలిస్తామని కేటిఆర్‌గారు చెప్పారు చాలా సంతోషం. పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. మా చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న దాదాపు 15, 20 పరిశ్రమలను ముచ్చర్ల ప్రాంతానికి తరలించే ఆలోచన ఏమైనా ఉన్నదా? మా ప్రాంతాలలో ఉన్న పరిశ్రమల కాలుష్యాన్ని మేము భరిస్తున్నాము. కానీ ఆ పరిశ్రమలలో స్థానిక యువకులకు మాత్రం ఉద్యోగాలు రావడం లేదు. ఒకవైపు కాలుష్యాన్ని ఆపుతూ, మరొకవైపు ఆ ప్రాంత యువకులకు ఉద్యోగాలు వచ్చే విధంగా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు: (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) అధ్యక్షా, మౌలాలీలో కొన్ని పరిశ్రమలున్నాయి. వీటి వల్ల అక్కడ ఉండే ప్రజలు కాలుష్య బారిన పడుతున్నారు. కాబట్టి, ఆ ప్రాంతాలను బదిలీ చేసే అవకాశం ఉందా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, హైదరాబాద్ నగరాన్ని పారిశ్రామిక కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం

కృత నిశ్చయంతో ఉంది. 2013 నవంబర్‌లో జీఓఎంస్ నెం. 20 ఇచ్చినప్పటికీ కూడా దానిని అమలులోకి తీసుకురాకపోవడానికి ప్రధానమైన కారణం కొత్త ప్రాంతానికి ఈ పరిశ్రమను తరలించినా అక్కడ కాలుష్య సమస్య శాశ్వతంగా లేకుండా తగు నివారణ చర్యలను ముందుగానే తీసుకొన్న తరువాత వాటిని తరలించాలనే ఉద్దేశంతో తరలించలేదు. మొత్తం 1,160 పరిశ్రమలు ఉన్నాయి. వీటిని క్లస్టర్ల వారిగా అవుటర్ రింగ్ రోడ్ వెలుపలికి తరలించాలి. ఎందుకంటే వీటిలో ఫార్మా, ఎలక్ట్రోప్లేటింగ్, టెక్స్‌టైల్స్, క్యాస్టింగ్, రెజ్జిన్, లెదర్ వంటి చాలా రకాల పరిశ్రమలు ఉన్నాయి. 19 ప్రతిపాదిత ప్రాంతాలను గుర్తించాము. ఆయా ప్రాంతాలలో అన్ని సౌకర్యాలను కల్పించిన తరువాత వీటిని తరలించే ఉద్దేశంతో ఉన్నాము. శ్రీ కర్నె ప్రభాకర్, రామచంద్రరావుగారు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా జీడిమెట్ల, నాచారంలోని మల్లాపూర్, పటాన్ చెరువు మొదలగు పరిశ్రమలలో Comprehensive effluent treatment plantsను ఏర్పాటు చేయించాము. చౌటుప్పల్లో, మౌలాలిలో ఉన్న కెమికల్ పరిశ్రమలను హైదరాబాద్ ఫార్మాసిటీకి తరలించాలనే ఉద్దేశంతో ఉన్నాము. 16 పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలిస్తాము. ఉద్యోగావకాశాలను అక్కడి స్థానికులకే ఇవ్వాలని పారిశ్రామిక యాజమాన్యులకు చెప్పడం జరిగింది.

## రహదారుల అభివృద్ధి

ప్రశ్న నెం. 1634 (83)

శ్రీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రతి గ్రామానికి మంచి రోడ్లను మండల ప్రధాన కార్యస్థానం నుండి జిల్లా రోడ్లకు రెండు లైన్ల రోడ్లను, జిల్లా ప్రధాన కార్యస్థానం నుండి రాష్ట్ర రాజధానికి నాలుగు లైన్ల రోడ్లను వేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి ?

(ఇ) ఎప్పటిలోగా పనిని ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) అవునండీ.

(ఆ) అనుబంధం- ఏ రూపంలో సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఇ) మండలం నుండి జిల్లా ప్రధాన కార్యస్థానాల అప్పగింత పనులను 2017, డిసెంబరు నాటికి పూర్తి కావచ్చు. కొన్ని కొత్త మండలాల నుండి జిల్లా ప్రధాన కార్యస్థానాలకు రెండు లైన్ల అనుసంధానాన్ని, జిల్లా ప్రధాన కార్యస్థానాల నుండి రాష్ట్ర రాజధానికి నాలుగు లైన్ల అనుసంధానాన్ని సమకూర్చేందుకు మరికొన్ని పనులు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి: (స్థానిక సంస్థలు – మహబూబ్‌నగర్) అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఏ గ్రామం నుండి అయినా ఎక్కడికి వెళ్లాలన్నా రహదారులు ఉండాలి. మహబూబ్ నగర్ జిల్లా నుండి మరియు కొత్తగా ఏర్పడిన మండలాల నుండి రహదారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ: (స్థానిక సంస్థలు – ఖమ్మం) అధ్యక్షా, భూపాల్ పల్లి జయశంకర్ జిల్లాలో వాజేడు మండలం హెడ్‌క్వార్టర్‌కి సింగిల్ లైన్ ఉంది. దానిని ఎప్పటిలోగా డబుల్ లైన్లగా మారుస్తారో తెలియజేయమని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 2,700 కిలోమీటర్ల రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మనకు ఉన్న నాలుగు హైవేలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఖర్చుపెట్టలేదు. Government of India నిధులు ఎప్పుడు ఇస్తుంది? రహదారుల నిర్మాణం ఎప్పుడు జరుగుతుంది? మొదలైన వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, సిద్ధిపేట జిల్లా కేంద్రం నుండి హుస్నాబాద్ గ్రామ పంచాయితీకి ఉన్న రోడ్డును వైడనింగ్ చేసి డివైడర్ వేసారు. ఆ రోడ్డు నుండి వాహనాలు వెళుతూ డివైడర్‌కు గుద్దుకుంటున్నాయి. కాబట్టి డివైడర్ దగ్గరలో కొన్ని సంకేతాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హుస్నాబాద్‌లో చెరువులను పూడ్చి ఆఫీసులను ఏర్పాటు చేశారు. ఆ చెరువులలో వచ్చే నీరంతా కూడా పొలాల్లోకి వచ్చి పోతున్నాయి. కాబట్టి రోడ్డు ప్రక్కన ఉన్న కాలువలను వాటిని డ్రైనేజీలుగా మార్చాలని గత పది సంవత్సరాల నుండి విజ్ఞప్తి చేస్తున్నాము. వాటిని డ్రైనేజీలుగా మార్చాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ పురాణం సతీష్‌కుమార్: (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, మండల హెడ్‌క్వార్టర్ నుండి జిల్లా హెడ్‌క్వార్టర్ వరకు మాస్‌గా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. దాదాపు సంవత్సరం క్రిందట శాంక్షన్ అయిన టెండర్స్ అన్ని కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ లేక ఇంకా కొన్ని పనులు

ప్రారంభం కాలేదు. కాబట్టి తొందరగా ఫారెస్ట్ క్లియరెన్స్‌ల కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసి పనులు ప్రారంభం అయ్యేటట్లు చూడాలి. రోడ్ల పెడల్పు విషయంలో టెండర్స్‌లో HMP పెడుతున్నారు. ప్రతి జిల్లాలో 5 గురు కాంట్రాక్టర్స్ ఉంటారు. ఇచ్చిన 40 పనులను వారే పంచుకొన్నారు కానీ, వాటిని ఇప్పటి వరకు ప్రారంభించ లేదు, కాబట్టి దాని మీద తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, కొత్త జిల్లాల ఏర్పాటుకు ముందు 459 మండలాలు ఉన్నాయి. అందులో 143 మండలాలకు జిల్లా ప్రధాన కార్యస్థానాలకు రెండు లైన్ల రోడ్లు అనుసంధానం చేయలేదు. దానికోసం రూ. 2,466 కోట్లతో 1848 కిలోమీటర్లకు రోడ్లు శాంక్షన్ చేయడం జరిగింది. 143 మండలాలకు గాను జిల్లా ప్రధాన కార్యస్థానాలకు 130 మండలాలకు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా 31 జిల్లాలు అయిన తరువాత 125 మండలాలను ప్రతిపాదించడం జరిగింది. వాటిలో 70 రహదారులకు రెండు లైన్ల రోడ్లు లేవు. వాటికి కూడా proposals తెప్పించుకుంటున్నాము. వీటన్నింటి కోసం సుమారు 943 కిలోమీటర్లు, 61 మండలాలకు రూ.1,655 కోట్లు, 8 జిల్లాలకు 161 కిలోమీటర్లకు రూ.896 కోట్లతో ప్రతిపాదనలు తీసుకున్నాం. వాటిని కూడా రాబోయే రోజుల్లో శాంక్షన్ చేపిస్తామని తెలియజేస్తున్నాము.

గత 60 సంవత్సరాలలో 2,572 కిలోమీటర్లు ఉంటే 2,876 కిలోమీటర్ల జాతీయ రహదారులను రెండు సంత్సరాలలో తీసుకురావడం జరిగింది. అందులో 6 రోడ్లను NHA కు ట్రాన్స్‌ఫర్ చేయడం, రూ. 8,000 కోట్లకు శాంక్షన్ చేయించడం, DPR లు సమర్పించడం జరిగింది. గత రెండున్నర సంవత్సరాలలో భారత దేశంలో 2013 యాక్ట్ కింద ఒక ఎకరం కూడా ల్యాండ్ అక్విజేషన్ జరగలేదు. అయినా వరంగల్ ల్యాండ్ అక్విజేషన్ ను పూర్తి చేసాము. వరంగల్ 4 లైన్ల రోడ్లను ఈ సంవత్సరం డిసెంబర్ 17 నాటికల్లా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. జాతీయ రహదారి సగటు 2.42 ఉంటే, ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. 8 సార్లు కేంద్ర మంత్రిని, 4 సార్లు ప్రధానమంత్రిని కేసీఆర్‌గారు కలిసి జాతీయ రహదారుల నిర్మాణానికి శాంక్షన్ తీసుకొని, DPR లు తయారు చేసి వాటిని కేంద్రప్రభుత్వానికి పంపించి, టెండర్లను కూడా సిద్ధం చేశామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా SNA రోడ్ల గురించి అడిగారు అది NHA పరిధిలో ఉంటుంది. వాటికి సంబంధించిన టెండర్లను కూడా పిలవడం జరిగింది. అదే విధంగా సుధాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, డ్రైనేజీ, సేఫ్టీ మేజర్స్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పనులను ప్రారంభిస్తున్నామని తెలియజేస్తున్నాను. లక్ష్మీనారాయణ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వాజేడు పంచాయితీరాజ్‌లో ఉంది. దానిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈ సంవత్సరమే దానికి శాంక్షన్ ఇస్తామని తెలియజేస్తున్నాను.

సతీష్ కుమార్ గారు అడిగిన దానికి సమాధానంగా ఫారెస్ట్ క్లియరెన్స్, ల్యాండ్ అక్విజేషన్‌కు సమాంతరంగా సంబంధిత అధికారులతో మాట్లాడాము. అవి కేంద్ర పరిధిలో ఉన్నాయి. వాటికి కూడా ప్రపోజల్స్ పంపించడం జరిగింది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల గోదావరి పరివాహక ప్రాంతాలలో ఈ సమస్య ఉంది. దాని గురించి కేంద్ర మంత్రిగారితో మన ముఖ్యమంత్రిగారు మాట్లాడటమే కాకుండా దానికి తగినటువంటి ప్రపోజల్స్ కూడా పంపించడం జరిగింది. తప్పకుండా తీవ్రవాద ప్రాంతాలలో, అటవీ ప్రాంతాలలో ఇబ్బందులను తొలగించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని తెలియజేస్తున్నాను.

**10.20 ఉ.** శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నేను పేపర్‌లో చదివిన వార్త ఏమిటంటే సంగారెడ్డి, నాందేడ్, ఎవత్‌మాల్ వరకు ఈ రోడ్డు NH-A క్రింద వస్తుందని ఉంది. అయితే 2012-13 లోనే ఈ రోడ్డుకి కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చింది. ప్రభుత్వం కూడా ఆ విషయాన్ని 2078 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ దాంట్లో చెప్పడం జరిగింది. నేను ఈ గవర్నమెంటు, ఆ గవర్నమెంటు జోలికి పోవడం లేదు. ఏ గవర్నమెంటయినా పని జరగాలి. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు జూన్ 2,2014 తరువాత ఒక ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టి, సిద్దిపేట రహదారిలో ఈ కంటోన్మెంట్ ఏరియా ఏదైతే ఉందో దానిని షిఫ్ట్ చేసి, అక్కడ రోడ్‌గాని, ఫ్లైవేలుగాని, బ్రిడ్జిలు గాని నిర్మిస్తామని ఆర్ అండ్ బి డిపార్టుమెంటు తరఫున పేపర్లో ఒక ప్రకటన కూడా వచ్చింది. ఆ ప్రపోజల్ విషయం ఏమైంది? ఉందా, లేక డ్రాప్ అయిందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఎల్‌ఓపిగారు చెప్పింది గతంలో ఆ రోడ్డు NH క్రింద ఉండేది. మొన్ననే దాన్ని NH-Aకి ట్రాన్స్‌ఫర్ చేశాము. రూ.2,200 కోట్లకు డిపిఆర్ కేంద్రానికి పంపించాము. నిన్న శాంక్షన్ కూడా చేసినట్లు కేంద్ర మంత్రి శ్రీ గడ్కరీగారు చెప్పిన విషయాన్ని గౌరవ ఎల్‌ఓపిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. భూ సేకరణ కొరకు కలెక్టర్లకు రిక్విజిషన్ ఇచ్చాము. ఆ పని పూర్తికాగానే టెండర్లు పిలవడం జరుగుతుంది. అదే విధంగా టౌన్‌లో ఉన్న నాలుగు రహదారుల గురించి కూడా డిఫెన్స్ వారితో మాట్లాడాము. వారికి ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చర్చలు జరుగుతున్నాయి.

ముఖ్యమంత్రిగారు కూడా కేంద్ర మంత్రిగారితో సంప్రదింపులు జరుపుతున్నారు. డిఫెన్సు వారికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి, ఆ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులను టేకప్ చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## నిఘా మరియు అమలు శాఖ ప్రయివేటు మరియు కార్పొరేటు విద్యా సంస్థల తనిఖీ

ప్రశ్న నెం. 1396 (84)

సర్వశ్రీ ఎం. రంగారెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్,ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని ప్రయివేటు విద్యా సంస్థలు నిఘా, అమలు శాఖ తనిఖీకి లోబడి ఉంటాయనే విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

(ఇ) అనేక ప్రయివేటు విద్యాసంస్థలకు యాజమాన్యాలు ప్రతిపాదిత తనిఖీకి వ్యతిరేకంగా నిరసిస్తూ తమ సంస్థలను పరీక్షా కేంద్రాలుగా ఇవ్వడానికి ముందుకు రావడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?

(ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలోని కొన్ని విద్యా సంస్థలు ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్(ఆర్‌టిఎఫ్), నిర్వాహణ ఫీజు (ఎంటిఎఫ్) నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన నిధుల మోసపూరిత అవకతవకలకు, దుర్వినియోగానికి పాల్పడినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందువల్ల, ప్రధాన పరిపాలన (వి & ఇ) శాఖ డైరెక్టర్ జనరల్‌ను సత్వరమే తనిఖీలను చేపట్టి, నిర్దిష్ట సిఫారసులతో పాటు ఒక నివేదికను కూడా ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించడమయింది.

(ఇ) అవునండి.

(ఈ) ప్రభుత్వం 2016, ఎం సెట్, 2016, టెట్ (ఉపాధ్యాయ అవ్రుత పరిక్ష) కోసం ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్షా కేంద్రాలను గుర్తించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేసి, సదరు పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.

శ్రీ ఎం. రంగారెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, కె.జి టు పి.జి. విద్యను ప్రజలకు అందిస్తామని ప్రభుత్వం ఒక పాలసీ నిర్ణయం ప్రకటించింది. కారణాలు ఏవైనా ఆ విషయం పై ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదనేది వాస్తవం. ఈ రోజు ప్రైవేట్ కాలేజీల్లో ఎడ్యుకేషన్ బాగున్నప్పటికీ, ఫీజులు భారీగా వసూలు చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంటు అయినా సక్రమంగా ఇవ్వండి. తల్లిదండ్రులకు ఈ రోజు భూములు, ఇతర ఆస్తులు కావాలన్న ఆశలు లేవు. కేవలం పిల్లల్ని బాగా చదివించాలని మాత్రమే వారు కోరుకుంటున్నారు. ఎన్నికలకు ముందు రివల్యూషనరీ స్టేట్‌మెంట్లు ఇచ్చి, ఇప్పుడు చేస్తున్నది ఏమిటి? అదీకాక, ప్రైవేటు విద్యాసంస్థల మీద విజిలెన్సు దాడులతో హెరాస్‌మెంటు ఒకటి. ఒక కాలేజీ బాగా నడుస్తున్నదని తెలిస్తే, దానిని ఏదో రూపంగా మూసివేయించడం. మన విద్యా విధానం బలంగా ఉండాలి. ఒకప్పుడు విద్యాస్థాయి చాలా బాగా ఉండేది. మన ఇంటర్మీడియట్ విద్యార్థి ఇతర దేశాల్లో పీజీ తేలిగ్గా పాస్ అయ్యేంత స్టాండర్డు ఒకప్పుడు ఉండేది. మంచి సంస్థలను కాపాడుకుంటూ, అలాంటివాటికి మెరుగైన సౌకర్యాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. విజిలెన్సు దాడులు తక్కువ చేస్తూ, మేనేజ్‌మెంట్ కాలేజీలను సక్రమంగా నడిపే రకంగా ఏమైనా ఆలోచన ఉందా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, విజిలెన్సు, పోలీసులను ఉపయోగించి విద్యా సంస్థల మీద దాడులు జరుపుతున్నారు. దానికి మేము ఏమీ అభ్యంతరం చెప్పము. కాని మనకు ఇంత పెద్ద విద్యా వ్యవస్థ ఉన్న తరువాత, పది మంది లోకల్ పోలీసులు వెళ్లడం, కాలేజి యాజమాన్యాన్ని హెరాస్ చెయ్యడం, దానితో కాలేజీవాళ్లు కోర్టుకి వెళితే, కోర్టు డైరెక్షన్ ఇచ్చింది- పోలీసులు యూనిఫాం లేకుండా తనిఖీలకు వెళ్లాలని. దాని వలన ప్రభుత్వానికి ఎంత ఇన్‌సల్ట్ అధ్యక్షా? మనం ఆలోచన లేకుండా పోలీసులను కాలేజీల తనిఖీలకు పంపితే, వాళ్లకు ఏం తెలుస్తుంది? కాబట్టి మీరు ఇతర యూనివర్శిటీల నుండి ఫ్యాకల్టీలను పిలిపించి, వారి చేత ఇన్‌స్పెక్షన్లు జరిపించండి. తప్పులు జరిగినప్పుడు, ఫీజు రీయింబర్స్‌మెంటులో బీద పిల్లల పేరు మీద అవకతవకలు జరిగినట్లయితే అప్పుడు కాలేజీ యాజమాన్యం మీద చర్యలు తీసుకోండి. అప్పుడు ఎవరూ అభ్యంతరపెట్టరు. కాని పోలీసులను పంపితే, వాళ్లు అక్కడ కరప్షన్ మొదలుపెట్టేసినారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మన దగ్గర ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్య ఎంత ఉండేది, ఈ మూడు సంవత్సరాలలో ఆ సంఖ్య ఎంత తగ్గింది, విద్యార్థుల సంఖ్య ఎంత తగ్గింది, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అవకతవకలకు పాల్పడిన సంస్థల నుండి డబ్బు రికవరీ చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, నాదొక సూచన. లా కాలేజీలను ఇన్‌స్పెక్షన్ చేస్తుంటారు. మా బార్ కౌన్సిల్ తరపున నేను కూడా వెళుతుంటాను. అదే విధంగా ఇంజనీరింగ్ కాలేజీలను తనిఖీ చేసేటప్పుడు పోలీసులు కాకుండా, ఐ.ఎ.ఎస్ లేదా అకడమీషియన్స్‌తో ఒక పర్మనెంట్ టీమ్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా సలహా.

రెండవ అంశం ఈ మధ్య ఎంసెట్ పేపర్ లీకేజిలో ప్రైవేట్ సంస్థల పాత్ర బయటపడింది. ప్రతి గల్లీలో కూడా మనకు అనేకమైన కోచింగ్ సెంటర్లు కనబడుతుంటాయి. అటువంటి చోట్లనుండే ఈ లీకేజి మొదలయింది. నేను గత సమావేశాల్లో కూడా అడిగాను. వాటి మీద ఏదైనా నియంత్రణ ఉందా? వారి కార్యకలాపాల పట్ల కొంత కంట్రోల్ పెట్టాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు: (స్థానిక సంస్థలు – కరీంనగర్) అధ్యక్షా, ఈ ఇంజనీరింగ్ కాలేజీలను A,B,C,D అనే కేటగిరీల క్రింద విభజించి, ఫీజులు వసూలు చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే. అదే విధంగా రాష్ట్రంలో నడుస్తున్న ప్రైవేటు స్కూళ్లను కూడా విభజించి, ఫీజులు వసూలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఒకవేళ అది ఉంటే, ఎప్పటిలోగా దానిని అమలు చేస్తారు?

శ్రీ ఫారూక్ హుస్సేన్: (నామినేటెడ్) అధ్యక్షా, ప్రైవేటు విద్యాసంస్థలు మన హైదరాబాద్ నగరంలో చాలా ఉన్నాయి. కాని వాటిల్లో సరైన మౌలిక వసతులు లేవు. మొన్న నేను నారాయణగూడాలో ఒక స్కూల్‌కి వెళితే, అక్కడ పార్కింగ్‌కి స్థలమే లేదు. అక్కడ పాఠశాల అయిపోతే దాదాపు 45 నిముషాల పాటు ట్రాఫిక్ మొత్తం ఆగిపోతుంది. కాబట్టి ప్రభుత్వం అటువంటి పాఠశాలలను తనిఖీ చేసి, గ్రౌండ్ ఉండేటట్లు, మంచి గాలి, వెలుతురు వచ్చేటట్లు, తాగునీటి సౌకర్యం ఉండేటట్లు, పార్కింగ్ సౌకర్యం కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రైవేటు విద్యా సంస్థల పట్ల ఎటువంటి వ్యతిరేకత లేదు. రూల్స్‌కి లోబడి ఏవైతే పనిచేస్తున్నాయో వాటిని ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుంది. అనవసరమైన తనిఖీలు, ఇతరత్రా ఇబ్బందిగాని పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన కాదు. కాని 2008లో అప్పటి ప్రభుత్వం ఫీ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిన తరువాత పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలనే ఒక మంచి లక్ష్యంతో, వారిని ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని మంచి ఆలోచనతో అప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడితే, పథకాన్ని ఏ రకంగా దుర్వినియోగం చేశారో, చేయబడిందో మన ఎల్‌ఓపిగారికి తెలియని విషయం కాదు. 2008 తరువాత ఇబ్బడిముబ్బడిగా ఇంజనీరింగ్ కళాశాలలు, మేనేజ్‌మెంట్ కళాశాలలు, ఫార్మసి, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు , ఏ రకమైన నార్మ్స్‌ను పాటించకుండా స్థాపించారు. నాణ్యమైన విద్యను అందించడం దేవుడెరుగును కాని, కనీస సౌకర్యాలు కూడా కల్పించని దుస్థితి ఏర్పడింది.

దాని ఫలితంగా విద్యా ప్రమాణాలు గణనీయంగా పడిపోవడం జరిగింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో సమావేశాలకు హాజరైనప్పుడు మీ రాష్ట్రంలో ఇంజనీరింగ్ పిల్లలకు కనీస ప్రమాణాలు ఉండడం లేదని, మీ రాష్ట్రం నుండే ఎక్కువగా ఫేక్ సర్టిఫికెట్లు వస్తున్నాయని వారిని ఆ విధంగా నేరుగా వేదికలపైనే ప్రశ్నించినప్పుడు, ఈ రకమైన పరిస్థితి మన తెలంగాణలో ఉండకూడదు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలన్నీ కూడా పటిష్టం చేయాలి. అంతేకాకుండా, విద్యా ప్రమాణాలు పెంచే దిశగా మన చర్యలు ఉండాలని చెప్పి, వారు మమ్మల్ని ఆదేశించడం జరిగింది.

దానికి అనుగుణంగానే JNTU వాళ్లు affiliations ఇచ్చే సందర్భంగా series of inspections చేయడం జరిగింది. గతంలో మన దగ్గర 346 ఇంజనీరింగ్ కాలేజీలుంటే వాటిని 246కి తగ్గించడం జరిగింది. వాటి గుర్తింపులను రద్దు చేయడం జరిగింది. అందుకు కారణాలు regulation normsను వాళ్లు పాటించలేదు కాబట్టి. అంతేకాకుండా ఈ ఫీ రీయింబర్స్‌మెంటు పథకం దుర్వినియోగం అవుతున్నది. అనేక కళాశాలు బోగస్ పేర్లతో, పిల్లలు లేకున్నా, ఉన్నట్లు చూపించి పెద్దమొత్తంలో ప్రభుత్వం నుండి నిధులు తీసుకుంటున్నారు, అవి దుర్వినియోగం అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు తక్షణమే విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ద్వారా అన్ని విద్యాసంస్థలను తనిఖీ చేయించమని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుని ఆదేశించడం జరిగింది. ఆ తనిఖీల్లో మౌలిక వసతులు ఉన్నాయా, లేదా, affiliation norms పాటిస్తున్నారా, లేదా, ఫీ రీయింబర్స్‌మెంటు పథకం సక్రమంగా అది RTF గాని, FTFగాని సక్రమంగా పిల్లలకు, విద్యా సంస్థలకు చేరుతున్నదా,లేదా, అని ఈ పారామీటర్స్ మీద తనిఖీలు చేయమని చెబితే, షెడ్యూల్ కాస్ట్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారు డైరెక్టర్, విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటువారికి ఈ విధంగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు వాళ్లు దాదాపు 683 కళాశాలలను తనిఖీ చేశారు. అందుకు సంబంధించి పూర్తి సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ నివేదిక రెండు భాగాలుగా ఉంది. ఒకటేమో యూనివర్శిటీలకు సంబంధించినది. ఆయా కాలేజీలు అఫీలియేషన్ నార్మ్స్‌ను పాటిస్తున్నాయా, లేదా అనే బాధ్యత ఆయా యూనివర్శిటీలకు ఉంటుంది. ఫీ రీయింబర్స్‌మెంటు విషయంలో ఏదైనా దుర్వినియోగం జరిగిందా అనే విషయం వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు చూసుకోవలసి ఉంటుంది. కాబట్టి విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వారు ఇచ్చిన రెండు భాగాలను చేసి, అఫీలియేషన్ నార్మ్స్ భాగాన్ని ఉన్నత విద్యాశాఖకు అప్పగించి, సంబంధిత యూనివర్సిటీలకు ఆ సమాచారం ఇచ్చి, వారి దగ్గరున్న పారామీటర్స్ ప్రకారం వారిని

క్రాస్‌చెక్ చేసి, తగు చర్యలు తీసుకోమని చెప్పాము. ఈ విధంగా ఉస్మానియా, కాకతీయ మరియు తెలంగాణలో అన్ని యూనివర్శిటీలకు ఈ సమాచారం ఇవ్వడం జరిగింది.

రెండవ భాగమేమో స్టూడెంట్స్ అటెండెన్సుగాని, ఫ్యాకల్టీ లేకపోవడము, లేదా ఫీజు రీయింబర్స్‌మెంటు విద్యార్థులకు సరిగా చేరకపోవడం వంటి సమాచారాన్ని సోషల్ వెల్ఫేర్‌కు, ట్రైబల్ వెల్ఫేర్‌కు, మైనారిటీ వెల్ఫేర్ ఇలా ఏ డిపార్టుమెంటులైతే ఆ ఫీ రీయింబర్స్‌మెంటు ఇస్తున్నాయో వారికి అందజేయడం జరిగింది. ఈ విధంగా యూనివర్శిటీలు మరియు వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లు కలిసి విజిలెన్సు ఇచ్చిన నివేదికను సమగ్రంగా పరిశీలిస్తున్నాయి. ప్రత్యేకంగా జేఎన్‌టియు క్రిందనే ఎక్కువ ప్రొఫెషనల్ కాలేజీలు ఉన్నాయి. అవి ఇంజనీరింగ్‌వి కావచ్చు, ఫార్మాకు సంబంధించినవి కావచ్చు, మేనేజ్‌మెంటు కాలేజీలు కావచ్చు. అనేక రకాలైన కాలేజీలు ఉన్నాయి. ఇప్పటివరకు జేఎన్‌టియు వారు తీసుకున్న చర్యల వల్ల, కాలేజీల సంఖ్య 346 నుండి 246కు వచ్చింది. ఆ 246 కాలేజీల్లో కూడా, జేఎన్‌టియు వారు ఇచ్చిన రిపోర్టును కంపేర్ చేసి చూసుకుని, మూడవ సారి కాలేజీలను ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు మరో 47 కాలేజీలను disaffiliation చేయడం జరిగింది. ప్రస్తుతానికి తెలంగాణలో 199 కాలేజీలు మాత్రమే అఫిలియేషన్ కలిగివున్నాయని సభకు మనవి చేస్తున్నాను.

ఫార్మసి విషయానికి వస్తే, మొత్తం 89 కాలేజీలు ఉండగా, వాటిలో 17 కాలేజీలకు అఫిలియేషన్ రద్దు చేయడం జరిగింది. ఎంబిఏ కాలేజీలు మొత్తం 30 ఉండగా, వాటిలో 10 కాలేజీలకు అఫిలియేషన్ రద్దు చేయడం జరిగింది. ఎందుకంటే ఈ కాలేజీలన్నీ అఫిలియేషన్ నార్మ్స్ ప్రకారం లేవు, అవసరమైన మౌలిక సదుపాయాలు గాని, ల్యాబ్స్‌గాని, కావలసిన ఫాకల్టీగాని లేకపోవడం వలన, basing on Vigilance & Enforcement Report, ప్రభుత్వం దగ్గరున్న సమాచారంతో పోల్చుకుని, వీటిని disaffiliate చేయడం జరిగింది.

సభ్యులు శ్రీ టి. భానుప్రసాదరావుగారు ఇంజనీరింగ్ కాలేజీల తరహాలోనే ప్రైవేట్ స్కూల్స్‌కి కూడా Fee Regulatory Committeeని ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. We are on the job. వచ్చే విద్యా సంవత్సరం నుండే దానిని అమలు చేయాలని ఆలోచిస్తున్నామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం యొక్క ఆలోచన ఒక్కటే. అది ప్రైవేటు సంస్థగాని, ప్రభుత్వ విద్యా సంస్థగాని, వాటిని పరిపుష్టం చేయాలని, బలోపేతం చెయ్యాలని, పిల్లలకు మెరుగైన, ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న ఆలోచనే తప్ప, ప్రైవేటు విద్యా సంస్థల పైన కక్ష సాధింపు ధోరణి మాత్రం కాదూ అని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు డిప్యూటి సిఎంగారు చాలా అనుభవం కలిగిన వారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో కూడా పనిచేసిన అనుభవం ఉంది. నేను కాదనడం లేదు. దళితుల పట్ల వారు మరింత శ్రద్ధ చూపుతారని మాకు తెలుసు. నేను చెప్పేది ఏమిటంటే ప్రస్తుతం ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్య 360 నుండి 199కి వచ్చింది. అంటే దాదాపు 160 కాలేజీలు తగ్గిపోయాయి. ఇంత పెద్ద ఎత్తున ప్రైవేట్ కాలేజీలను మూసివేయడం, దీని వెనుక తెలంగాణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశమే అంటున్నారు. మరో వైపునుండేమో ప్రైవేటు యూనివర్శిటీలను తీసుకువస్తామంటున్నారు. ఒక పక్క ప్రైవేటు కాలేజీలను మూసివేస్తూ, మరొక ప్రక్కన ప్రైవేటు యూనివర్శిటీలను పెట్టాలనే ఆలోచన ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఇది మంచి ప్రయత్నం కాదు. ఇందులో బీద పిల్లలకు, దళితులకు, మైనారిటీలకు సీట్లు దొరకవు. ఈ యూనివర్శిటీలు ధనవంతులకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఈ రోజు చూస్తే ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో బీదపిల్లలకు రిజర్వేషన్ లేదు. బీద పిల్లలకు ఆ ఫీజులను చెల్లించే స్థోమత ఉండదు. వారు ఆ చదువు చదువుకునే స్థితిలో ఉండరు. ఈ రకంగా వారి పట్ల వివక్షత చూపించడం మంచిది కాదు. కాబట్టి దయచేసి ఈ ప్రపోజల్‌ను ఉపసంహరించుకోండి. ప్రభుత్వం నడిపే యూనివర్శిటీలనే బలోపేతం చెయ్యండి. వాటి స్టాండర్డ్స్‌ను పెంచండి.

10.40 ఉ. శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఇప్పటికి కూడా తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి కన్వీనర్ కోటా క్రింద 1.12లక్షల సీట్లున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరమూ ఇంటర్మీడియేట్ ఎంపిసి గ్రూపుతో పరీక్షలు రాసేవారు 1.50లక్షల మంది విద్యార్థులుంటారు. 1.50లక్షల మందిలో దాదాపు 1.20లక్షల మంది ఇంటర్మీడియేట్ సెకండ్ ఇయర్ పాస్ అవుతారు. 1.20లక్షల మంది ఎంసెట్ రాస్తే అందులో 85వేల నుంచి 90 వేల మంది క్వాలిఫై అవుతారు. ఈవిధంగా క్వాలిఫై అయిన వారందరికీ కూడా కన్వీనర్ కోటాలో సీట్లుంటాయి. తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కన్వీనర్ కోటాలో 75వేల సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. కన్వీనర్ కోటాలో 35వేల సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. అంటే అవసరానికి మించి మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ఇప్పుడు కన్వీనర్ కోటా సీట్లు కూడా భర్తీ కావడం లేదు. కాబట్టి ఇంజనీరింగ్ కోర్సు చేయాలనే ప్రతి విద్యార్థికి అవకాశం ఉంది, మినిమమ్ ఎంసెట్ క్వాలిఫై అయితే చాలు, they will get

admission అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇక ప్రైవేటు యూనివర్శిటీల గురించి మాట్లాడారు. ఈ ప్రైవేటు యూనివర్శిటీలకు సంబంధించి మేమేమీ బిల్లు తీసుకురాలేదు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్శిటీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వపరంగా మేము ప్రకటించలేదు. కానీ ఒక విషయం మాత్రం మీకు చెప్పదలుచుకున్నాను. భారతదేశంలో 29 రాష్ట్రాలున్నాయి, మనది 29వ రాష్ట్రం. 24 రాష్ట్రాలలో ప్రైవేటు యూనివర్శిటీలున్నాయి. 246 ప్రైవేటు యూనివర్శిటీలు ఈరోజు భారతదేశంలో ఉన్నాయి. భారతదేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కావచ్చు, బిజెపి పాలిత రాష్ట్రాలు, కమ్యూనిస్టు పాలిత రాష్ట్రాలు, రీజినల్ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా ఈరోజు ప్రైవేటు యూనివర్శిటీలను ఎంకరేజ్ చేస్తున్నాయి. దేశంలో ప్రైవేటు యూనివర్శిటీలు లేనిది ఎక్కడంటే .. కేరళ, జమ్మూ అండ్ కాశ్మీర్, త్రిపుర, తెలంగాణ, తమిళనాడు, గోవా రాష్ట్రాలు. తమిళనాడులో ప్రైవేటు యూనివర్శిటీలకు బదులు number of deemed universities ఉన్నాయి. అంటే దేశ వ్యాప్తంగా ప్రైవేటు యూనివర్శిటీలు వస్తున్నాయి. ఒకవేళ అవి రావలసి వస్తే మన తెలంగాణ బిడ్డలకి అన్యాయం జరగకుండా ఎలా ఉండాలో మీరు ఆలోచన చేసి మాకు చెప్పాలి కానీ, ఎక్కడా లేనిది తెలంగాణ రాష్ట్రంలోనే చేస్తున్నారు, మన వాళ్లకి అన్యాయం జరుగుతోంది, తెలంగాణాలో మేమేదో కొత్తగా ప్రయోగాలు చేస్తున్నామని మాట్లాడడం కరెక్టు కాదు. నేడు దేశంలో అన్ని పార్టీలు, ప్రభుత్వాలు ప్రైవేటు యూనివర్శిటీలను ఎంకరేజ్ చేస్తున్నాయి. అయితే దేశ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు యూనివర్శిటీలు ఏయే రాష్ట్రాలలో ఉన్నాయి, అవి ఏరకంగా వస్తున్నాయి, యస్సీ యస్టీ బిసి పిల్లలకి అడ్మిషన్స్‌లో రిజర్వేషన్ అమలు చేస్తున్నాయా, అలా లేకపోతే ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నారా అన్నది తెలంగాణ ప్రభుత్వం నుండి వర్కవుట్ చేస్తున్నాం. దీని మీద ఇంకా ఏమీ నిర్ణయం తీసుకోలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### బి.సి. చేతి వృత్తుల వారికి శిక్షణా తరగతులు

ప్రశ్న నెం.1465 (85)

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన అడవులు & వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు చెందిన చేతి పనివారలకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన అడవులు & వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న ):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

రజకుల దోబీఘాట్లు మరియు నాయి బ్రాహ్మణులకు సంబంధించిన విషయాలను, బిసి లలో ఉండే చేతి వృత్తుల వారికి సంబంధించిన అన్ని విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. బిసి లలో ఉండే చేతి వృత్తుల వారికి సంబంధించిన అన్ని విషయాలను అధ్యయనం చేయడం జరిగింది. చేతి పనివారలకు శిక్షణా తరగతులను నిర్వహించడానికి ఏమి చర్యలు తీసుకున్నారని అడిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిసి లలో ఉన్న చేతి వృత్తుల వారు, ఆర్టిజన్స్ కి సంబంధించి వివిధ రాష్ట్రాలలో ఏవిధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలుసుకోవడానికి కొన్ని రాష్ట్రాలకు వెళ్లి పరిశీలన చేయడం జరిగింది. కుమ్మరి, శాలివాహనులకు సంబంధించి రాజస్థాన్, గుజరాతు రాష్ట్రాలలో కొన్ని కార్యక్రమాలు జరిగాయని మాదృష్టికి రావడం జరిగింది. త్రిపురలో మేదరి వారికి సంబంధించి కొన్ని కార్యక్రమాలు జరిగాయని మాదృష్టికి వచ్చింది. మా శాఖ తరఫున బృందాలు ఆ రాష్ట్రాలకు వెళ్లి పరిశీలించి రావడం జరిగింది. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ముఖ్యమంత్రిగారి చొరవతో బిసి యువతీ యువకులకు ఓన్ యువర్ కార్ అనే పథకాన్ని తీసుకురావడం జరిగింది. చిట్యాలలో మట్టితో గ్లాసులు, ప్లేట్లు తయారు చేయడం జరుగుతోంది, దీన్ని రాష్ట్రంలో ఉన్న కుమ్మరి, శాలివాహనుల వరకు తీసుకుపోవడం జరుగుతోంది. శిల్పారామంలో ఆర్టిజన్స్ కొరకు ప్రత్యేకంగా ఒక షాపును కేటాయిస్తున్నాం. తెలంగాణాలో వాళ్లంతా మంచి స్కిల్‌తో పని చేస్తున్నారు. వాళ్లు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించడానికి, అమ్మడానికి కొంత ల్యాండు తీసుకొని అక్కడ ఎగ్జిబిషన్ పెట్టించే విషయాన్ని పరిశీలిస్తున్నాం. ఈ రాష్ట్రంలోనే కాదు, వేరే రాష్ట్రాలలో కూడా వాళ్ల కార్యక్రమాలు చేసుకోవడానికి అవకాశం కల్పించే విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. అతి త్వరలో అవి ఏర్పాటు చేసి వాళ్లందరినీ ఆదుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, మేము అడగకముందే మంత్రిగారు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల గురించి చాలా వివరంగా చెప్పారు. కుమ్మరి, శాలివాహనుల గురించి చెప్పారు. గుజరాతులో వెనుకబడిన తరగతుల వారు స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము ద్వారా శిక్షణ పొంది ఆధునిక పద్ధతుల్లో

వస్తువులను తయారు చేస్తున్న విషయాన్ని మంత్రిగారు చెప్పడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు చెప్పినా, ఈ కుల వృత్తుల వారికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టలేదు. గ్రామీణ ప్రాంతాలలో ఈ కుమ్మరి, శాలివాహనులు కుండలు తదితర మట్టి పాత్రలు తయారు చేసేవారు. కానీ ఈరోజు మారుతున్న సమాజంలో, కులవృత్తులు అంతరించిపోతున్న సందర్భంలో ఆధునిక పద్ధతులను అవలంబించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా రెండు విషయాలు చెబుతాను. గుజరాతులో ఆధునిక పద్ధతుల ద్వారా మట్టితో ఫ్రిజ్, ఫిల్టర్లు తయారు చేస్తున్నారు. మట్టితో కుక్కర్లు, కడాయి, డిన్నర్ సెట్లు, గ్లాసులు, మట్కా పెయింటింగు తయారు చేస్తున్నారు. ఆధునిక పద్ధతుల్లో మట్టి కుండలు, పాత్రలు తయారు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా స్కిల్ డెవలప్మెంటు ప్రోగ్రాము టేకప్ చేసి అన్ని కుల వృత్తుల వారికి శిక్షణ ఇప్పిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఈ స్కిల్ డెవలప్మెంటుకి సంబంధించిన ఒక పుస్తకాన్ని మీద్వారా మంత్రిగారికి ఇవ్వదలుచుకున్నాను. దయచేసి దాన్ని మంత్రిగారికి అందజేయాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా సభ్యులు తన దగ్గర ఉన్న పుస్తకాన్ని గౌరవ ఛైర్మన్‌కి అందజేశారు)

గ్రామాలలోని కంసాలి/అవుసలి వారికి గతంలో చాలా పనులుండేవి. కానీ ఈరోజు గ్రామాలలో పనులు తగ్గిపోతున్నాయి. బంగారు నగలను పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, తమిళనాడు నుంచి ఇక్కడికి తీసుకొస్తున్నారు. మన దగ్గరే వీళ్లకి శిక్షణ ఇప్పించినట్లయితే ఆ బంగారు నగలు ఇక్కడే తయారుచేయించినట్లయితే వాళ్లకి ఉపాధి చూపించిన వాళ్లం అవుతాం. దాదాపు 112 కులాలలో 20, 30 కులాల వారు కులవృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీళ్లందరికీ తప్పకుండా స్కిల్ డెవలప్మెంటు ప్రోగ్రాము టేకప్ చేస్తే వాళ్లకి మంచి చేయూతని ఇచ్చిన వాళ్లమవుతామని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, సభా సమయం వృథా గాకుండా నేను ముందే చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ చేతి వృత్తుల మీద ఆధారపడిన కులాల విషయం గురించి మేము ఆల్‌రెడీ పరిశీలన చేశాం. గౌరవ సభ్యులు చెప్పినవాటికి సంబంధించి ఈ సమావేశాల తర్వాత ప్రత్యేకంగా నేను, మా అధికారుల బృందం రాజస్థాన్, గుజరాతు రాష్ట్రాలకు వెళ్లి ఆ కార్యక్రమాలను పరిశీలించడం జరుగుతుంది. విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి వారు ఏదైతే శిక్షణా కార్యక్రమాలు చేపట్టారో వాటిని ఏర్పాటు చేస్తాం. తెలంగాణ ప్రాంతంలో గతంలో ఈ కుల వృత్తుల వారు ఏవిధంగానైతే చక్కగా బతికారో, ఆవిధంగా మళ్లీ బతకడానికి కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు సూచించారు. చేతి వృత్తుల మీద ఆధారపడిన కులాల వారందరికీ కూడా ఆధునిక పద్ధతుల్లో శిక్షణా కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంటు కార్యక్రమాలు చేపట్టి వాళ్లని అన్ని విధాల ఆదుకోవడానికి, ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖకు బడ్జెటు కేటాయింపు

ప్రశ్న నెం.1438 (86)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు సమాచార, పౌర సంబంధాల శాఖ కోసం కేటాయించిన బడ్జెటు వివరాలు ఏమిటి?

(ఆ) సదరు కాలాలలో ప్రకటనల జారీకి, అయిన వ్యయానికి కేటాయించిన బడ్జెటు వివరాలేమిటి?

(ఇ) సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా సాగునీటి, గ్రామీణాభివృద్ధి, మిషన్ కాకతీయ, పరిశ్రమలు, మునిసిపలు పరిపాలన శాఖలు జారీ చేసిన ప్రకటనల వివరాలేమిటి?

(ఈ) 2014-15, 2015-16, 2016 ఆగస్టు వరకు ఈ విషయంలో సదరు శాఖలు చేసిన వ్యయం ఎంత?

గౌ.న ముఖ్యమంత్రిగారి తరఫున రోడ్లు, భవనాలు, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఆ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఇ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

(ఈ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, సియం గారి తరఫున ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు సమాధానం ఇచ్చారు. 2014-15లో అడ్వర్టయిజ్మెంట్లకు రూ.102కోట్ల బడ్జెటు ఉంది. ఇందులో ప్రింట్ మీడియాకి రూ.37కోట్లు, అవుట్‌డోర్ మీడియాకి రూ.4.51కోట్లు, ఎలక్ట్రానిక్ మీడియాకి రూ.7.98కోట్లు, ప్రెస్ అకాడమీకి రూ.10.00కోట్లు.... టోటల్‌గా రూ.102కోట్ల బడ్జెటు పెట్టారు. తర్వాత సంవత్సరం 2015-16 వచ్చేసరికి బడ్జెట్ రు.265కోట్లు

అయింది. ఒకేసారి డబుల్ కంటే ఎక్కువ అయింది. 2016-17 వచ్చేసరికి రూ.505కోట్లు పెట్టారు. దేని అడ్వర్టయిజ్మెంటు గురించి ఇంత బడ్జెటు కేటాయించారు? మెట్రో రైలు ఎవరి హయాంలో వచ్చింది? వాటర్ గ్రిడ్‌కి సంబంధించి గోదావరి జలాలను తీసుకొచ్చే పనులు 85శాతం కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి. కృష్ణా ఫేజు-3 కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగింది. కాంగ్రెస్ తీసుకొచ్చిన స్కీములు పూర్తయిన తర్వాత, దాన్ని మీ ప్రభుత్వం తరఫున అడ్వర్టయిజ్ చేసుకోవడానికి రూ.194కోట్లను కేవలం ప్రింట్ మీడియాకి ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం పూర్తి కాకముందే అంత ఖర్చు చేశారు. ఇది ప్రజల డబ్బు, మీరేమో ఈవిధంగా ఖర్చు చేస్తున్నారు. రైతులకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వలేకపోతున్నారు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇవ్వలేకపోతున్నారు. టూ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిందెన్ని, మీరు దాని అడ్వర్టయిజ్మెంటుకి ఖర్చు చేసింది ఎంత? ఈ సంవత్సరం బడ్జెటులో రూ.505కోట్లు పెట్టారు, అంత అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తోంది.

ఇక జర్నలిస్టుల విషయానికి వస్తే – ఈ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలైంది, జర్నలిస్టులకి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేదు. వాళ్ల హెల్త్ కార్డులు అడిగితే రాజీవ్ ఆరోగ్యశ్రీతో కలుపుతామన్నారు, అదీ లేదు, ఇదీ లేదు. ట్రీట్మెంటు కోసం జర్నలిస్టులు కార్పోరేటు హాస్పిటల్స్‌కి పోతే చేర్పించుకోవడానికి వారు తయారుగా లేరు, ప్రైవేటు హాస్పిటల్స్ వాళ్లు తయారుగా లేరు. అలాగే నిమ్స్‌లో కూడా చేర్పించుకోవడానికి తయారుగా లేరు. వాళ్లగతేమిటి? ఎందుకు వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు? ప్రెస్ అకాడమీకి కేటాయించిన రూ.100కోట్లు ఖర్చు కాలేదు. స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను చెప్పండి . మీ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలైంది. ఎప్పటి లోగా జర్నలిస్టులకు ఈ అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు ఇస్తారు? మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీ వరకు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రరావు: అధ్యక్షా, small and medium newspapers కి సంబంధించిన జర్నలిస్టులకి కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసనసభ నియోజకవర్గం) గతంలో ఐయన్‌యస్ గుర్తింపు ఉన్న ఏజెన్సీకి రూ.75లక్షల లోపు ఇచ్చేది. ఇప్పుడు ఎ,బి,సి అని కేటగిరీలు చేసి, సింగపూర్ బేస్డ్ జెడబ్ల్యుటి అనే ఏజన్సీ స్థానికంగా ఉన్న ఇవైడబ్ల్యు ఏజన్సీని పర్చేజ్ చేసి, మోనోపలీగా వ్యవహరిస్తూ, వాళ్లే మొత్తం మ్యానిపులేట్ చేసే పరిస్థితి వచ్చింది. తెలంగాణాకి చాలా అన్యాయం జరుగుతున్న పరిస్థితి ఉంది. ఎంప్యానల్‌మెంటులో మార్పులు చేసే అవకాశం ఉందా? మార్పులు చేయండి. ఉర్దూ పేపర్లకి అడ్వర్టయిజ్మెంట్లు ఈ స్థాయిలో రావడం లేదు. మైనారిటీ పాపులేషన్ ఎక్కువగా ఉంది. ఈ రెండు అంశాలను పరిశీలించండి. అడ్వర్టయిజ్మెంట్లు ఇచ్చే విషయంలో పెద్ద ఎత్తున మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోంది, అందులో కొంతమంది అధికారుల పాత్ర కూడా ఉంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, షబ్బీర్ అలీ గారు మొదటి దాని గురించి క్వశ్చన్ వేశారు, రూ.200 కోట్లుంటే రూ.100కోట్లు అయిందని అడిగారు. అది ఆరు నెలలకు మాత్రమే. 2014, జూన్ 02 నాడు రాష్ట్రం ఏర్పడింది కాబట్టి మిగతా ఆరు నెలలకి మేము చేశాం. అది సంవత్సరం మొత్తానికి కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

భారతదేశంలో మొట్టమొదటిసారిగా జర్నలిస్టుల వెల్ఫేర్ కోసం రూ.100 కోట్లు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం టిఆర్‌యస్ ప్రభుత్వం. దానికి రూ.100కోట్లు ఇచ్చాం కాబట్టి ఈ సంవత్సరం బడ్జెటులో ఇది చూపించబడింది. కొత్త రాష్ట్రంలో రెండున్న సంవత్సరాల పరిపాలన అయింది కాబట్టి ఈ సంవత్సరం ఎక్కువ అడ్వర్టయిజ్మెంట్లు ఇచ్చిన మాట వాస్తవం. ఐటి లో గానీ, పరిశ్రమల విషయంలో గానీ జాతీయ స్థాయిలో ఈ రాష్ట్ర గుర్తింపు కోసం, ఈ రాష్ట్రంలో పరిశ్రమలు సాధించడం కోసం, ఈ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియజేయడం కోసం ప్రింట్ మీడియాకి ఎక్కువ అడ్వర్టయిజ్మెంట్లు ఇచ్చిన మాట వాస్తవమే. అది కూడా బడ్జెటుకి లోబడే ఇచ్చామే తప్ప ఎక్కువ ఇవ్వలేదు. బడ్జెటులో ఎంతైతే ప్రొవైడ్ చేశామో అదే ఖర్చు పెడుతున్నాం. అందులో ప్రజోపయోగమైన కార్యక్రమాలు.. హరిత హారం కావచ్చు, పరిశ్రమలు కావచ్చు, మిషన్ కాకతీయ కావచ్చు, రాష్ట్రంలో ఏవైతే పనులు జరిగాయో వాటిని అడ్వర్టయిజ్ చేయడానికి ఖర్చు చేశాం. గతంలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అవి ఈ ప్రభుత్వ హయాంలో ఏమేరకు వచ్చాయి, ఏరకంగా చేస్తున్నామో చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఆవిధంగా చెప్పుకోవడం కోసం, ఈ రాష్ట్రానికి గుర్తింపు రావడం కోసం, ఈ రాష్ట్రంలో అభివృద్ధి సాధించడం కోసం అడ్వర్టయిజ్మెంట్లకి ఖర్చు పెడుతున్నాం తప్ప మరొకటి కాదు. ప్రజలను చైతన్యవంతులను చేయడం కోసం, స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి, ముఖ్యంగా హరిత హారానికి, ఎన్నడూ జరగని కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి, మేము చేసినటువంటి కార్యక్రమాలు పబ్లిక్‌కి, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు తెలిసేలా అడ్వర్టయిజ్మెంట్స్ ఇచ్చాం. అందులో ఎక్కువ ఖర్చు

అయిన మాట వాస్తవమే. అది కూడా బడ్జెటుకి లోబడే చేశామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల గురించి అడిగారు. జిల్లాలకు సంబంధించి కమిటీలు వేశాం, స్టేట్ లెవెల్‌లో కమిటీ పూర్తయింది. జిల్లాలకు సంబంధించి కూడా త్వరలో పూర్తి చేస్తామని షబ్బీర్ అలీ గారికి తెలియజేస్తున్నాను. సుధాకర్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి ... తప్పకుండా పరిశీలించి అవకతవకలు లేకుండా స్ట్రీమ్‌లైన్ చేశాం. బోగస్ లేదు, మ్యాచ్ ఫిక్సింగ్ లేదు. మ్యాచ్ ఫిక్సింగ్ పెట్టుకోవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. రియల్‌గా ఉన్న పేపర్స్‌కి, వాస్తవంగా ఉన్న ఏజెన్సీస్‌కి మాత్రమే అడ్వర్టయిజ్‌మెంట్లు ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: ఎంక్వైరీ వేయండి, ప్రూవ్ చేస్తాం. ఉర్దూ పేపర్లకి అడ్వర్టయిజ్‌మెంట్లు రావడం లేదు.

## నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్థాపన

ప్రశ్న నెం.1463 (87)

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) గత పది సంవత్సరాలలో ఏర్పాటైన డిగ్రీ కళాశాలల సంఖ్య జిల్లా వారీ వివరాలు ఏమిటి?

(ఆ) రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఇ) నిజామాబాదు జిల్లా, డిచ్‌పల్లిలో డిగ్రీ కళాశాలను మంజూరు చేసే ప్రతిపాదన కూడా ఏదైనా ఉందా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ ) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) గత 10 సంవత్సరాలలో, తెలంగాణలో 61 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడమయింది. 61 కళాశాలల జాబితాను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) (ఆ& ఇ) నిజామాబాదు జిల్లా, డిచ్‌పల్లితోపాటు అందిన వివిధ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: సార్, ఇంతకు ముందు మేము అడిగిన ప్రశ్నలకు పూర్తి స్థాయిలో మంత్రిగారి నుంచి సమాధానం రాలేదు. జర్నలిస్టులకు సంబంధించి ఏమీ చెప్పలేదు.

మిస్టర్ ఛైర్మన్: వాదోపవాదాలకు ఇది సమయం కాదు. మీరు అడిగారు, వారు చెప్పారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: జర్నలిస్టులకు ఎప్పటిలోగా హెల్త్ కార్డులు ఇస్తారు? రెండున్నర సంవత్సరాలు పూర్తయింది, చిన్న చిన్న న్యూస్ పేపర్ల వారికి, ఉర్దూ పేపర్ వారికి గవర్నమెంటు అడ్వర్టయిజ్‌మెంట్లు లేవు.

**11.00 ఉ.** శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అక్రిడిడేషన్‌కి సంబంధించి వెల్‌నెస్ కార్డులు ఇచ్చాము. ఆరోగ్యశ్రీ క్రింద కూడా నడుస్తోంది. అలాగే ప్రభుత్వం జర్నలిస్టులకి ఏదైతే ఇస్తుందని వాగ్దానం చేసిందో అది పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీరు (ఎల్ఓపి గారిని ఉద్దేశించి) ఆవిధంగా సభను శాసించలేరు. ఒకసారి మంత్రిగారు చెప్పారు, అయిపోయింది. ప్రతిదాని మీద మీకు హామీలు కావాలంటే కాదు.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ఎల్ఓపి గారు చెప్పిన విషయాన్ని గౌరవ మంత్రివర్యులు నోట్ చేసుకున్నారు. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి ఉర్దూ పేపర్లకు కూడా, ఈ పత్రిక ఆ పత్రిక, ఈ భాష ఆ భాష అని తేడా ఏమీ లేదు. న్యాయంగా ఉండేటటువంటి పేపర్లకు అన్నింటికి కూడా ఆ సర్క్యులేషన్ ప్రకారంగా ఇస్తాం. ఉర్దూ పత్రికలకు కూడా ఇస్తామని చెప్పి గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల స్థాపన

ప్రశ్న నెం.1463 (87)

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఈ) గత పది సంవత్సరాలలో ఏర్పాటైన డిగ్రీ కళాశాలల సంఖ్య జిల్లా వారీ వివరాలు ఏమిటి?

(ఉ) రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఊ) నిజామాబాదు జిల్లా, డిచ్‌పల్లిలో డిగ్రీ కళాశాలను మంజూరు చేసే ప్రతిపాదన కూడా ఏదైనా ఉందా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ) (శ్రీ కడియం శ్రీహరి):- (ఇ) గత 10 సంవత్సరాలలో, తెలంగాణలో 61 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడమయింది.

61 కళాశాలల జాబితాను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఈ) (ఆ & ఇ) నిజామాబాదు జిల్లా, డిచ్‌పల్లితోపాటు అందిన వివిధ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

అనుబంధం

ప్రశ్న నెం. 1463 (ఎస్ ) 6వ సమావేశం

ఎ – భాగం

గత 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు సంబంధించిన జిల్లావారీ పట్టిక

| వరుస సంఖ్య | సంవత్సరం | కళాశాల పేరు | జిల్లా పేరు |
|---|---|---|---|
| 1. | 2007 | జిడిసి, ఉట్నూరు | ఆదిలాబాద్ |
| 2. | 2008 | జిడిసి (డబ్లూ), మంచిర్యాల | మంచిర్యాల (కొత్త) |
| 3. | 2008 | జిడిసి, లక్సెట్టిపేట్ | |
| 4. | 2009 | జిడిసి, (డబ్లూ), నిర్మల్ | నిర్మల్ (కొత్త) |
| 5. | 2008 | జిడిసి, చొప్పదండి | కరీంనగర్ |
| 6. | 2008 | జిడిసి, మెట్‌పల్లి | జగిత్యాల (కొత్త) |
| 7. | 2008 | జిడిసి, గంబిరావుపేట | రాజన్న (సిరిసిల్ల) కొత్త |
| 8. | 2008 | జిడిసి, నేలకొండపల్లి | ఖమ్మం |
| 9. | 2008 | జిడిసి, మణుగూరు | భద్రాద్రి (కొత్తగూడెం) కొత్త |
| 10. | 2008 | జిడిసి, వరంగల్ | వరంగల్ (పట్టణ) |
| 11. | 2015 | జిడిసి, మడికొండ | |
| 12. | 2007 | జిడిసి, ఏటూరునాగారం | జయశంకర్ (భూపాలపల్లి) కొత్త |
| 13. | 2008 | జిడిసి, భూపాలపల్లి | |
| 14. | 2008 | జిడిసి, మహదేవ్‌పూర్ | |
| 15. | 2008 | జిడిసి, తొర్రూర్ | మహబూబాబాద్ (కొత్త) |
| 16. | 2009 | జిడిసి, మరిపెడ | |
| 17. | 2009 | జిడిసి, గార్ల | |
| 18. | 2008 | జిడిసి, పరకాల్ | వరంగల్ (గ్రామీణ) కొత్త |
| 19. | 2014 | జిడిసి, వర్ధన్న పేట | |
| 20. | 2015 | జిడిసి (డబ్ల్యూ) జడ్చర్ల | మహబూబ్ నగర్ |
| 21. | 2008 | జిడిసి (డబ్ల్యూ) గద్వాల్ | జోగులాంట (గద్వాల్) కొత్త |
| 22. | 2013 | జిడిసి, శాంతినగర్ | |
| 23. | 2008 | జిడిసి, నాగర్‌కర్నూల్ | నాగర్‌కర్నూల్ (కొత్త) |
| 24. | 2008 | జిడిసి (డబ్ల్యూ) | నాగర్‌కర్నూల్ |
| 25. | 2008 | జిడిసి, కొల్లాపూర్ | |
| 26. | 2008 | జిడిసి, కల్వకుర్తి | |
| 27. | 2008 | జిడిసి, అచ్రాబాద్ | |
| 28. | 2008 | జిడిసి, ఆత్మకూర్ | వనపర్తి (కొత్త) |
| 29. | 2013 | జిడిసి, పెబ్బేర్ | |
| 30. | 2008 | జిడిసి (డబ్ల్యూ)మెదక్ పట్టణ | మెదక్ |
| 31. | 2008 | జిడిసి, నర్సాపూర్ | |
| 32. | 2008 | జిడిసి, కూకట్‌పల్లి | |
| 33. | 2013 | జిడిసి, మల్కాజ్‌గిరి | |
| 34. | 2014 | జిడిసి (డబ్ల్యూ) జహీరాబాద్ | సంగారెడ్డి (కొత్త) |
| 35. | 2008 | జిడిసి, నారాయణ ఖేడ్ | |
| 36. | 2008 | జిడిసి, పటాన్‌చెరు | |
| 37. | 2012 | జిడిసి (డబ్ల్యూ) జోగిపేట | |
| 38. | 2013 | జిడిసి (డబ్ల్యూ) బుదేర | |
| 39. | 2008 | జిడిసి (డబ్ల్యూ) సిద్ధిపేట | సిద్ధిపేట (కొత్త) |
| 40. | 2008 | జిడిసి, హుస్నాబాద్ | |
| 41. | 2008 | జిడిసి (డబ్ల్యూ), గజ్వేల్ | |
| 42. | 2008 | జిడిసి, దుబ్బాక | |
| 43. | 2008 | జిడిసి, చేర్యాల | |
| 44. | 2008 | జిడిసి, చండూర్ | నల్గొండ |
| 45. | 2013 | జిడిసి, మిర్యాలగూడ | |
| 46. | 2009 | జిడిసి, నకిరేకల్ | |
| 47. | 2013 | జిడిసి, హుజూర్ నగర్ | సూర్యాపేట (కొత్త) |
| 48. | 2008 | జిడిసి, ఆలేర్ | యాదాద్రి (కొత్త) |
| 49. | 2009 | జిడిసి, మోర్తాడ్ | నిజామాబాద్ |
| 50. | 2013 | జిడిసి, దర్పల్లి | |
| 51. | 2013 | జిడిసి, భీంగల్ | |
| 52. | 2008 | జిడిసి, యల్లారెడ్డి | కామారెడ్డి (కొత్త) |
| 53. | 2008 | జిడిసి, చేవెళ్ళ | రంగారెడ్డి |
| 54. | 2008 | జిడిసి, ఇబ్రహీంపట్నం | |
| 55. | 2008 | జిడిసి, హయాత్ నగర్ | |
| 56. | 2009 | జిడిసి, షాద్‌నగర్ | |
| 57. | 2014 | జిడిసి, శేరిలింగంపల్లి | |
| 58. | 2008 | జిడిసి, తాండూరు | వికారాబాద్ (కొత్త) |
| 59. | 2008 | జిడిసి, కొడంగల్ | |
| 60. | 2014 | జిడిసి, (డబ్ల్యూ), గొల్కొండ | హైదరాబాద్ |
| 61. | 2015 | జిడిసి, సీతాఫల్‌మండి | |

శ్రీ ఉల్లోళ్ల గంగాధర గౌడ్‌: అధ్యక్షా, ఇదివరకే డిచ్‌పల్లిలో ఐదు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అలాగే డిచ్‌పల్లి మరియు జక్రాన్‌పల్లి, ఇందల్‌వాయి ప్రాంతాల్లో డిగ్రీ కళాశాలలు లేవు. నిజామాబాద్ పట్టణంలో కేవలం ఒకటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంది. నిజామాబాద్‌లో మరియు ఆసిఫాబాద్‌లో పోయిన సంవత్సరమే ప్రభుత్వం డిగ్రీ కళాశాలలను ప్రారంభిస్తుందని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ ఇంకా ప్రారంభించలేదు. కనీసం వచ్చే విద్యా సంవత్సరానికైనా ప్రారంభించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే నిజామాబాద్‌లో తెలంగాణ యూనివర్సిటీ ఉంది. ఒకవేళ ఈ డిగ్రీ కళాశాలలను ప్రారంభిస్తే డిగ్రీ పూర్తవగానే తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థులకి పి.జి. చేసుకునే అవకాశం ఉంటుంది.

SRI SYED AMINUL HASAN JAFRI: (Local Bodies, Hyderabad)

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): حیدرآباد میں فلک نما جونیئر کالج کو ڈگری کالج میں upgrade کرنے کے لئے اور چنچل گوڑہ جونیئر کالج کو ڈگری کالج میں upgrade کرنے کے لئے میری گزارش ہے اور گولکنڈہ کا کالج تو sanction ہو گیا۔ چنچل گوڑہ جونیئر کالج کا campus بہت بڑا ہے آپ وہاں پر ڈگری کالج قائم کر سکتے ہیں، اور اسی طرح سے فلک نما جونیئر کالج کا campus بھی بڑا ہے آپ وہاں پر بھی ڈگری کالج قائم کر سکتے ہیں۔ پرانے شہر میں ڈگری کالجس صرف دو ہی ہیں۔ ایک سٹی کالج ہے اور دوسرا حسینی عالم ڈگری کالج ہے۔ تو یہ دو کالجس کو آپ کتنی جلدی شروع کر سکتے ہیں اس کے بارے میں بتائے تو اچھا ہوگا۔

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, 2004వ సంవత్సరం నుండి 2014వ సంవత్సర మధ్య కాలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రారంభించారు. కానీ ఆ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఒక్క లెక్చరర్ పోస్టు కూడా లేదు, వాటిలో సరైన వసతులు లేవు. కాబట్టి ఆ లెక్చరర్ పోస్టులను మంజూరు చేసి, కళాశాలల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపడుతుందా అనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పురాణం సతీష్ కుమార్ : అధ్యక్షా, ఆసిఫాబాద్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని గతంలోనే ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. ఉమ్మడి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గారు దానికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కానీ, ఇంతవరకు డిగ్రీ కళాశాల ప్రారంభించబడలేదు. అప్పుడు ఆసిఫాబాద్ పట్టణం నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ ఉండేది, ఇప్పుడది జిల్లా హెడ్‌క్వార్టర్ అయింది. కాబట్టి, ఎప్పటిలోగా అక్కడ డిగ్రీ కళాశాల ప్రారంభిస్తారనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లుగా, జిల్లాల పునర్విభజన తరువాత ఏర్పడ్డ మొత్తం 31 జిల్లాలకి గానూ, ఒక్క ఆసిఫాబాద్ జిల్లాలోనే డిగ్రీ కళాశాల లేదు. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతి తీసుకొని 2017-18 సంవత్సరానికి గానూ ఆసిఫాబాద్‌లో డిగ్రీ కళాశాల ప్రారంభిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. ఫలక్‌నామా మరియు చంచల్‌గూడా జూనియర్ కళాశాలలను డిగ్రీ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని సభ్యులు కోరిన విషయాన్ని ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. అలాగే డిచ్‌పల్లిలో కూడా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. వివిధ జిల్లాలు, నియోజకవర్గ కేంద్రాలు మరియు మండల కేంద్రాల నుండి డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వద్ద దాదాపు 80 ప్రతిపాదనలు ఉన్నాయి. వాటన్నింటి విషయంలో విద్యార్థుల సంఖ్యనుబట్టి, ఫీడ్‌బ్యాక్‌నుబట్టి పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించకముందు తెలంగాణ ప్రాంతంలో 58 డిగ్రీ కళాశాలలు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మూడు డిగ్రీ కళాశాలలు ప్రారంభించడం జరిగింది. ఆ 58 డిగ్రీ కళాశాలలకు ఎక్కడా భూమి లేదు, భవనాలు లేవు, స్టాఫ్‌ను కూడా మంజూరు చేయలేదు. కేవలం కాగితాల మీద కళాశాలలకి శాంక్షన్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ యాభై ఎనిమిది డిగ్రీ కళాశాలల అన్నింటికి కూడా ల్యాండ్ ప్రొక్యూర్‌మెంట్ చేసే బాధ్యత జిల్లా కలెక్టర్లకు అప్పజెప్పాం. అందులో 31 డిగ్రీ కళాశాలలకి ల్యాండ్ ప్రొక్యూర్ చేసి ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. వాటిలో ఒక్కొక్క డిగ్రీ కళాశాలకి రూ.2.25లక్షల చొప్పున భవన నిర్మాణాల కొరకు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఎనిమిది పాత డిగ్రీ కళాశాలలకి కూడా భవన నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. 39 డిగ్రీ కళాశాలలకి మౌలిక వసతుల కొరకు వంద కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

అలాగే రూసా క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి రూ.170కోట్లకు అప్రూవల్ వచ్చింది. అందులో భాగంగా రూ.126కోట్లతో మౌలిక వసతులకి మంజూరు చేయడం జరిగింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే ఉన్నత విద్య క్రింద మౌలిక వసతుల కొరకు దాదాపు రూ.225కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరు చేయడం జరిగింది. లెక్చరర్స్‌ని కూడా ప్రధానంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌తో వాటిని రన్ చేయడం జరుగుతున్నది. కొత్తగా ఏర్పడినటువంటి అన్ని కళాశాలలకి స్టాఫ్‌ని ఏర్పాటు చేయడం కొరకు మా శాఖ తరపున ఆర్థిక శాఖకి ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఆర్థిక శాఖ నుండి అనుమతి రాగానే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తమరిద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

## డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రశ్న నెం. 1496 (88)

సర్వశ్రీ డి. రాజేశ్వర్ రావు, కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదులో డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. జగదీశ్‌రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ఎన్‌టిఆర్ గార్డెన్స్ ప్రక్కన హిల్‌రాక్ ప్రాంతంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్‌గారి 125 అడుగుల ఎత్తైన విగ్రహ నిర్మాణాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించి, శంకుస్థాపన చేయడం జరిగింది. దేశం వెలుపల, దేశం లోపల నిర్మించిన ఎత్తైన విగ్రహాల ఫ్యాబ్రికేషన్, ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాల అధ్యయనం తర్వాత రోడ్డు మ్యాప్‌ను ఖరారు చేయడానికి డా॥ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. సదరు పని కొనసాగుతున్నది.

శ్రీ డి. రాజేశ్వర్ రావు : (నామినేటెడ్) అధ్యక్షా, 125 అడుగుల ఎత్తులో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీసుకోవడం చాలా హర్షనీయం. దేశ, విదేశాల్లో ఏ రాష్ట్రంలోనైనా ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా డా.బి.ఆర్. అంబేద్కర్ గారి పేరు చెప్పుకుంటారు. కానీ ఎవ్వరూ అంతగా గుర్తించలేదు. ఆయన జన్మస్థానమైన మహారాష్ట్ర రాష్ట్రం కూడా గుర్తించలేదు. చిన్న రాష్ట్రాలుగా ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయనే డా.బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనలో భాగంగా మన రాష్ట్రం ఏర్పాటు కొరకు అందరూ ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది.

డా.బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనల ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి గారు ఎస్సీలను ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. కాబట్టి, ఆ అంబేద్కర్ విగ్రహాన్ని ఎప్పటిలోగా నిర్మిస్తారో తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, అట్టడుగు వర్గాల ఆత్మ గౌరవాన్ని 125 అడుగుల ఎత్తుల రూపంలో నెక్లెస్ రోడ్డు ప్రక్కన డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించాలనే నిర్ణయం తీసుకొన్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి అలాగే ఆ విగ్రహ ఏర్పాటు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న గౌరవ మంత్రివర్యులకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఆ విగ్రహానికి సంబంధించిన నిర్మాణ పనులు ఏ స్థాయిలో ఉన్నవి? ఆ పనుల్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాలను తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : (స్థానిక సంస్థలు – హైదరాబాద్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రజలు డా.బి.ఆర్. అంబేద్కర్ గారికి రుణపడి ఉన్నారు. 125 అడుగుల ఎత్తైన డా.బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామనే నిర్ణయం తీసుకున్నందుకు చాలా సంతోషం. ఆ విగ్రహాన్ని ఒక్క సంవత్సరంలో పూర్తి చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేయడం జరిగింది. ఈ విగ్రహ ఏర్పాటు విషయంలో మనం ప్రపంచమంతా తిరగడం అవసరం లేదు. మన దగ్గర ఐటి వ్యవస్థ బాగుంది. మనం ఇక్కడే కూర్చొని ప్రపంచంలో ఎక్కడా ఏమి జరుగుతుందనేది చూసుకోవచ్చు. 20మందితో కూడిన కమిటీ గుజరాత్, సిక్కిం, చైనాకు వెళ్లి నిధులంతా వృధా చేసే అవసరం లేదనేది నా భావన. ఇప్పటివరకు ఈ విగ్రహ ఏర్పాటు విషయంలో నిధులు ఎన్ని ఖర్చు చేశారు? ఎప్పటిలోగా విగ్రహ ఏర్పాటు పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 125 అడుగుల ఎత్తైన విగ్రహ ఏర్పాటు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తూ తాను మిగతా ఆలోచనల లాగా అతి ఉన్నతమైన స్థాయిలో ఏవిధంగానైతే ఆలోచిస్తారో, తాను చేయదలచుకున్న పని ఏదైనా పర్‌ఫెక్ట్‌గా ఉండాలని ఈ విగ్రహ ఏర్పాటు విషయంలో కూడా ఆలోచిస్తూ రాబోయే తరాలకు కూడా గుర్తుండిపోయే విధంగా ఉండాలని ఆలోచిస్తున్నారు. ఎక్కడా కూడా చిన్న పొరపాటు జరగకుండా ఉండడం కొరకు గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీలో గౌరవ మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు అలాగే సాంకేతికంగా ఆలోచించే విధంగా కొందరు అధికారులను కూడా తీసుకోవడం జరిగింది.

ఆ కమిటీ ఇప్పటివరకు మూడుసార్లు సమావేశమై ఉప కమిటీలు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఫైన్ ఆర్ట్స్ కళాశాల వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ మరియు ఇతర సాంకేతిక నిపుణులతో ఒక కమిటీని మరియు అధికారులతో ఇంకొక కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మన దగ్గర ఏర్పాటు చేస్తున్న శ్రీ రామానుజ చార్యుల వారి విగ్రహం మరియు గుజరాత్‌లో, ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఒకటి, రెండు విగ్రహాలు చేయడం జరిగిందని అక్కడికి అదేవిధంగా సిక్కింలో బుద్ధుడి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందంటే అక్కడికి కూడా వెళ్లి రావడం జరిగింది. అయితే ఆ విగ్రహం ఏ మెటల్‌తో చేయాలి, దేని జీవిత కాలం ఎంత ఉంటుంది, ఎన్ని వందల సంవత్సరాలు అది నిలబడే అవకాశం ఉంది. ఇక్కడ ఉండే పర్యావరణానికి అనుకూలంగా ఏ లోహంతో చేస్తే బాగుంటుంది. అనే అన్ని విషయాలని పరిగణనలోకి తీసుకునే అంశాలు. అలాగే చైనాలో కూడా మంచి విగ్రహాలు చేయబడ్డాయనే

సమాచారం ఉంది. అక్కడికి కూడా వెళ్లాలని ఆలోచిస్తున్నాము. డా.బి.ఆర్. అంబేద్కర్ గారు ఈ దేశానికే గొప్ప రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా, రాబోయే కాలంలో ఈ దేశంలో ఏ సమస్యలు వస్తాయి. అనేటువంటివి అన్నీ ఊహించి ఆ సమస్యలకు పరిష్కారం కనుగొనే పద్ధతిలో రాజ్యాంగాన్ని నిర్మాణం చేయడమే కాకుండా, రాష్ట్రాలకు సంబంధించి కూడా ఏ సమస్యలు రాబోతాయి, రాష్ట్రాల్లో మైనారిటీ ప్రాంతాలుగా ఉండేటువంటి ప్రజలు కోరుకునే హక్కుల్ని మెజారిటీగా ఉండే వారు ఎట్లా అణచివేసే అవకాశం ఉంది. దానికి కావాల్సిన రెమెడీని కూడా రాజ్యాంగంలో పెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కావాల్సిన మార్గాన్ని ఆనాడే సుగుమం చేసి పోయారు. నిజమే వారికి తప్పకుండా తెలంగాణ సమాజం ఋణపడి ఉంటుంది.

11.20 ఉ. ఆ పద్ధతుల్లో ఒక గొప్ప వ్యూహాన్ని పెట్టాలనుకుంటున్నాం కాబట్టి ఎక్కడా కూడా చిన్న పొరపాటు జరగవద్దనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసిన తరువాతనే ఈ కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ ఇప్పటికే మూడుసార్లు సమావేశమై ఉప కమిటీలు కూడా వేయడం జరిగింది. అధికారులు, టెక్నీషియన్స్, ఆర్కిటెక్ట్స్ అందరితో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరంలో చేయలేదని అన్నారు. అది అంత సులువుగా జరిగే పని కాదు, దాదాపు రూ.70.00 కోట్ల వరకు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా ఉన్నది. ఇంకా ఎక్కువైనా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఇప్పటికే ఆయన విగ్రహాన్ని రూపకల్పన చేసి, అది ఫైనల్ అయి, అందరూ అంగీకరించిన తరువాత, అప్పుడు ప్రధానమైన విగ్రహానికి అనుమతించాల్సి ఉంటుంది. త్వరలోనే టెక్నికల్ కమిటీ వారు సబ్మిట్ చేస్తారు. అది చేయగానే గౌరవ ముఖ్యమంత్రి గారికి చూపించి, మిగతా అధికారులందరూ కూడా కూర్చొని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

ఎందుకంటే చాలా చోట్ల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ వారి పేరు చెబితే గానీ గుర్తు పట్టే పరిస్థితిలో ఉంటున్నాయి. కాబట్టి ఇంత భారీ ఎత్తున డా. బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని చూస్తే, వారు జీవించి ఉన్నట్లుగా రావాలనే గొప్ప ఆలోచనతో ఈ కమిటీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. ఫలాన తేదీ నుండి ఫలాన తేదీ వరకు అనుకొని చేయాలంటే జరిగే పని కాదు. సాధ్యమైనంత తొందరగా అనుకున్న సమయంలోనే పూర్తి చేయాలని అనుకున్నాం. తరువాత చైనా దేశానికి కమిటీ బృందం వెళ్లేది ఉంది. వెళ్లి వచ్చిన తరువాత తప్పకుండా వారి విగ్రహాన్ని పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎంత కేటాయించారు, ఎన్ని రోజులలో ఈ ప్రాజెక్టు రిపోర్టుకు శాంక్షన్ ఇచ్చి, కన్‌స్ట్రక్షన్ మొదలు పెట్టి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దయచేసి స్పెసిఫిక్‌గా చెప్పవలసిందిగా కోరుకుంటున్నాము.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారు, మిగతా సభ్యులు నెల, రెండు నెలల్లో పూర్తి చేస్తారా, అని అడుగుతున్నారు. అది కరెక్టు కాదు. ఎందుకంటే మనం వేసిన టెక్నికల్ కమిటీ వారు ప్రపంచంలో ఉన్న గొప్ప విగ్రహాలను పరిశీలించాలని చెప్పడం జరిగింది. మొన్ననే చైనాకు వెళదామనుకుంటే అక్కడ వాతావరణం అనుకూలంగా లేదు. అందువల్ల ఆగిపోవడం జరిగింది. ఈ సమావేశాల అయిపోగానే తప్పకుండా అక్కడికి వెళ్లి వచ్చిన తరువాత ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా వారి విగ్రహాన్ని పూర్తి చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అటవీ భూముల ఆక్రమణ

ప్రశ్న నెం. 1480 (89)

డా॥ ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన అటవీ & పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) పెద్ద ఎత్తున అటవీ భూములు ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

(ఇ) ఈ సమస్యను పరిష్కరించేందుకు రెవెన్యూ & అటవీ అధికారులతో శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవ అటవీ & పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- (అ) అవునండీ.

(ఆ) అంచనాల ప్రకారం, 2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణం గల అటవీ భూమి ఆక్రమణకు గురయింది. ఇది రాష్ట్రంలోని మొత్తం అటవీ భూమిలో దాదాపు 11 శాతంగా ఉంది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. ఆర్. భూపతి రెడ్డి : (స్థానిక సంస్థలు - నిజామాబాద్) అధ్యక్షా, ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం 33 శాతం గ్రీన్ కవరేజ్ ఉండాలనే ఉద్దేశ్యంతో హరిత హారం అనే కార్యక్రమాన్ని చేపట్టింది.

చాలా ఊర్లలో రెవెన్యూ శాఖకు, పోలీ హౌస్ శాఖకు ఈ బోర్డర్‌లలో డిస్‌ప్యూట్ ఉంది. చాలా గ్రామాలలో బోర్లు వేసుకున్నారు, వారికి పట్టాలు కూడా ఇచ్చారు. ఇప్పుడు అటవీశాఖ వారు వచ్చి త్రవ్వుతున్నారు. ఇలాంటి పరిస్థితి చాలా గ్రామాలలో ఉంది. సుమారు 2.94 లక్షల హెక్టార్లు forest land encroachment అని చెబుతున్నారు.

It is almost 11 percent of the forest land. అటవీ భూమి ఇంకా ఆక్రమణకు గురి కాకుండా ఉండడానికి గానీ, అలాగే రైతులకు ఏదైతే పట్టాలిచ్చారో వారికి రెవెన్యూ శాఖ వారు సర్వే చేసి రైతులకు సంబంధించిందని అంటున్నారు. అటవీ శాఖ వారు మాత్రం వారిదని అంటున్నారు. అలాగే కంబైన్డ్ సర్వేలో ఇచ్చినప్పుడు కూడా వారికి లొకాలిటీ ఇవ్వడం లేదు. కాబట్టి దీనిమీద సమగ్రమైన మిషనరీ ఏర్పాటు చేసి, forest encroachment కాకుండా ఆపడానికి, అదేవిధంగా రైతులకు అన్యాయం జరగకుండా సరైన మెకానిజం ఏమైనా ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, 2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణం అనేది ఇప్పుడు ఆక్రమణకు గురైంది కాదు, గత దశాబ్దాల కాలం నుండి ఆక్రమణకు గురైందని చెప్పాను. అందుకొరకే దానికి సంబంధించిన వ్యక్తుల పైన గతంలో మా శాఖ ద్వారా కోర్టులో కేసు పెట్టడం జరిగింది. గౌరవ సభ్యులకు నేను చెప్పేదేమంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత encroachment లను తగ్గించాము తప్ప, ఏ ఒక్క అటవీ భూమి ఆక్రమణకు గురి కాలేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే అటవీ శాఖ మరియు రెవెన్యూ శాఖకు సంబంధించిన విషయాలలో కొంత వరకు తగాదాలు ఉన్నాయి. గతంలో బోర్లు వేసుకొని, మోటర్లు పెట్టుకొని వ్యవసాయం చేస్తున్నారని చెబుతున్నారు. ఆనాడు చిన్న, సన్నకారు రైతులు బోర్లు వేసుకొని మోటర్లు పెట్టుకున్నా, వ్యవసాయం చేసుకున్న వారిని మా అటవీశాఖ నుండి తొలగించడం లేదని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అటువంటి సమస్యలు దశాబ్దాల కాలం నుండి ఆక్రమణకు గురై, ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అటవీ శాఖ సంబంధిత అధికారులు అటువంటి చర్యలు తీసుకున్నట్లయితే వారి పేర్లతో సహా ఇవ్వండి, తప్పకుండా వారిమీద తగిన చర్యలు తీసుకుంటాము.

రెండవది – అటవీ మరియు రెవెన్యూ శాఖల విషయంలో చాలా సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయి. మొన్ననే ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ శాఖలకు సంబంధించిన తగాదాల గురించి రిపోర్టు కూడా సేకరిస్తున్నాం. రాబోయే రోజులలో 'సర్వే ఆఫ్ ఇండియా' వారితో సర్వే చేయించి ఆ భూములు ఏ శాఖ క్రిందకు వస్తాయో తెలిసిన తరువాతనే ఆ నిర్ణయం తీసుకుంటాం. అటవీ భూములను, రెవెన్యూ శాఖకు సంబంధించిన భూముల్లో అసైన్డ్ చేసి, చిన్న, సన్నకారు రైతులకు ఇవ్వడం జరిగింది. దానిని సర్వే ఆఫ్ ఇండియా వారితో సర్వే చేయించిన తరువాత అటువంటివి ఏమైనా ఉంటే, వాటిమీద తగిన చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు స్పష్టంగా తెలియజేస్తున్నాను.

## మూసీ నది ఆధునికీకరణ

ప్రశ్న నెం.1594 (90)

సర్వశ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, పూల రవీందర్, కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) మూసీనది సుందరీకరణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి?

(ఆ) మూసీనది సుందరీకరణ పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి?

(ఇ) దానిలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల వివరాలేమిటి?

గౌ.న సమాచార సాంకేతిక విజ్ఞాన, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ & ఆ) హెచ్ఎండిఏ సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించింది. "జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక" క్రింద ప్రాజెక్టుకు నిధులు అందించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పించడం కోసం సదరు నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఇ & ఈ) నదిని పరిశుభ్రపరచడం, ఒడ్డు స్థిరీకరణ, సైకిల్ ట్రాకుల అభివృద్ధి, జాగింగ్ ట్రాకులు, నగర స్థాయి పౌర సౌకర్యాలు, నాలెడ్జ్ పార్కు, ఎకోటూరిజం, ఆటలు, ఉల్లాస సౌకర్యాలు, రబ్బర్ డ్యాంలతో వాటర్‌పూల్స్‌ను ఏర్పాటు చేయడం, రహదారి అనుసంధానం, వంతెనల నిర్మాణం, కేంద్రీకృత మురుగుశుద్ధి ప్లాంట్ (ఎస్‌టిపి)లోకి పొడి వాతావరణ ప్రవాహాల మళ్లింపు కోసం మురుగునీటి విధానం, నీటి కాలుష్యాన్ని తగ్గించడం.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, మా మంత్రి గారు ఎంత అందంగా ఉన్నారో, అంతే సుందరంగా మూసీ నది సుందరీకరణ జరుగుతుందన్న విశ్వాసం మాకు ఉంది. మూసీ నదికి సంబంధించిన పరివాహక ప్రాంతంలో నా ఇల్లు ఉన్నది. ఆ వాసన గురించి ఇబ్బంది పడిన వారిలో నేను కూడా బాధితుడినే. ఒకానొక సందర్భంలో మూసీనది పైన గౌరవ మంత్రిగారు ప్రయాణించేటప్పుడు నేను వారితో ఉన్నాను. అప్పుడు వారి ఆలోచనలు వినడం జరిగింది. ఇది ఎప్పటిలోగా పూర్తి చేస్తారో, చెప్పినట్లయితే ప్రజలకు కూడా అర్థమవుతుందనే ఉద్దేశ్యంతో వేసినటువంటి ప్రశ్న.

అయితే ఇప్పుడు వేసిన ట్రీట్‌మెంట్ ప్లాన్‌లే కాకుండా హైదరాబాద్‌లో రవాణా సౌకర్యానికి సంబంధించినటువంటి విషయంలో కూడా కేవలం చాదర్‌ఘాట్, పురానాపూల్, నాగోల్ బ్రిడ్జి మాత్రమే కాకుండా ఇంకొక మూడు, నాలుగు బ్రిడ్జీలు వేస్తే బాగుంటుందనే అభిప్రాయం ప్రజలలో ఉన్నది. అలాగే బండ్లగూడ నుండి ఉప్పల్ భగాయత్‌కు కూడా ఒక బ్రిడ్జి వేసినట్లయితే ఇంకా సౌకర్యవంతంగా ఉంటుంది. కాబట్టి ఈ పనులన్నీ కూడా ఎప్పటిలోగా పూర్తవుతాయో, చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు : అధ్యక్షా, మూసీనదిలో ఉన్నటువంటి కాలుష్యం వలన నాగోల్ వరకు వాసన వస్తోంది. దానివల్ల దోమలు కూడా ఎక్కువవుతున్నాయి. అలాగే మూసీనది ప్రక్కన encroachment విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہہ رہا ہوں کہ یہ موسی ندی کے اوپر سابقہ حکومت بھی اس کی صفائی کے لئے اور اس کی ترقی کے لئے Hafeez Contractor Committee کو بھی ڈالے تھے۔ پھر آپ اس میں کہہ رہے ہیں کہ ہم re-proposals کا حکومت بند کو دے رہے ہیں تو پھر کیا ان proposals میں وہی Contractor صاحب ہی ہیں یا ان کے Architect ہیں یا پھر کوئی دوسری ایجنسی ہے؟ کوئی بھی ایجنسی ہونے دو لیکن یہ کام کب تک شروع ہوگا اور حکومت ہند سے کب تک permission آنے کی امید ہے؟ اور حیدرآباد کی عوام جیسا کہ ابھی پربھاکر صاحب نے کہا کہ وہاں مچھر اور بدبو سے سب سے زیادہ میں ہی اس سے متاثر ہوں تو اس کے لئے میں چاہتا ہوں کہ موسی ندی کی اگر جلد سے جلد صفائی ہوگی تو حیدرآباد میں tourists اور بھی بڑھیں گے اور اس سے حیدرآباد کی عوام کو راحت ملے گی۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): آپ کو پتہ ہوگا کہ بیس سال سے موسی ندی کو صاف کرنے کے لئے اور اس کی خوبصورتی کے لئے projects کو take up کیا گیا تھا۔ National River Conservation Project کے تحت Phase-I کے وقت وہاں پر NDA Government تھی اور یہاں پر TDP کی حکومت تھی تو اس وقت بھی یہ take up کیا گیا تھا اور اس کے بعد بھی take up کیا گیا ہے۔ اس میں دو تین ایجنسیز involve ہو رہے ہیں۔ کچھ کام آپ HMWS&SB کو دے رہے ہیں، کچھ کام آپ HMDA کو دے رہے ہیں، اس کی کچھ ذمہ داری آپ GHMC کو دے رہے ہیں۔ اس میں single agency نہیں ہے اور ایک پلان آپ river conservation کا ہے دوسرا پلان آپ beautification کا بنا رہے ہیں۔ اگر آپ اس کے لئے integrated plan بنائیں گے تو بہت اچھا رہے گا۔

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులందరి ఆలోచన, ప్రభుత్వం యొక్క ఆలోచన ఒక్కటే. ఒకనాడు మూసీనది నగరానికి ఒక అద్భుతమైన నీటి వనరుగా ఉండేది. కానీ, ఈరోజు మురికి కూపంగా, నల్లగా మారిందన్న మాట వాస్తవం. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నది. ప్రధానంగా మూడు అంకాలున్నాయి.

ఒకటి – హైదరాబాద్ మహానగరంలో 93 శాతం మురుగు నీరు మూసీనదిలోకి గ్రావిటీ ద్వారా ప్రవహిస్తోంది. ఈ 93 శాతం ఉన్న 1400 ఎంఎల్‌డి మురుగు నీటిలో సగం 700 ఎంఎల్‌డి మాత్రమే ఎస్‌టిపిలు పెట్టడం జరిగింది. అల్టిమేట్‌గా ఈ నీటిని శుద్ధి చేయకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాలను ఎంత అందంగా డెవలప్ చేసినా కూడా అక్కడ మనుషులు కూర్చునే పరిస్థితి ఉండదు. గతంలో రబ్బర్ డ్యామ్ కట్టి కొంత సుందరీకరణ చేసే విధంగా ప్రయత్నం చేశారు. ఎప్పుడైతే రబ్బర్ డ్యామ్ కట్టినారో అక్కడ మురుగు నీరు నిల్వ ఉండడం వలన దోమలు తయారై, అక్కడికి వచ్చే పర్యాటకులను కూర్చోనివ్వని పరిస్థితి ఉండటం వల్ల హైకోర్టు ముందు కట్టిన రబ్బర్ డ్యామ్ కూడా ఈరోజు నిరుపయోగంగా మారిపోయింది. దానివలన పర్యాటకులు రావడం కాదుకదా, కనీసం అక్కడి నుండి వెళ్లే వారు కూడా కూర్చునే పరిస్థితిలో లేరు. దీనిని రెండు కోణాల్లో చూడాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ఒకటి, మిగతా 700 ఎంఎల్‌డి కి కూడా వెంటనే ఎస్‌టిపిలు నిర్మాణం చేయవలసిన అవసరముంది. ఇంతకుముందు జాఫ్రీగారు ప్రస్తావించారు. దానిని హెచ్‌ఎండబ్ల్యుకి అప్పజెప్పడం జరిగింది. ఎందుకంటే హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సివరేజ్ బోర్డు మొత్తం హైదరాబాద్ నగరంలోని సివరేజ్ ట్రీట్‌మెంట్ గాని, సివరేజ్ హ్యాండ్లింగ్ గాని మొత్తం హెచ్‌ఎండబ్ల్యు వారే చేయాలనే ఉద్దేశ్యంతో అప్పజెప్పడం జరిగింది.

మూసీ సుందరీకరణ ఏదైతే ఉందో, దానిని హెచ్‌ఎండిఏ కి అప్పజెప్పాము. ఇందులో పెద్ద ఇబ్బంది ఏమి లేదు. గౌరవ సభ్యులు జాఫ్రీ గారు కోరినట్లుగా తప్పకుండా ఒక ప్రతిపాదన పరిశీలిస్తున్నాం. మూసీ సుందరీకరణ కార్యక్రమానికి సంబంధించి స్పెషల్ అథారిటీని కూడా క్రియేట్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. ఎందుకంటే ఈ మూడు సంస్థలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలంటే ఒక యూనిఫైడ్ అథారిటీ ఆధ్వర్యంలో నడిపిస్తే బాగుంటుందనే ఆలోచన కూడా ఉంది.

అధ్యక్షా, ఈ కార్యక్రమాన్ని ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో ఎన్ఆర్‌సిపి నుంచి నిధులను అడుగుతూనే ఇంకో వైపు ప్రభుత్వం కూడా ప్రత్యామ్నాయాలు కూడా అన్వేషిస్తున్నాము. అదేవిధంగా మన హైదరాబాద్‌లో మూసీ నది ఏ విధంగా ఉందో, అలాగే జైపూర్‌లో

అమిన్ హుసేన్ అల్లా అని అంటున్నారు. గతంలో దానిని ద్రవ్యావతి నది అనే వారు. ఆ కార్యక్రమాన్ని అక్కడ టాటా ప్రాజెక్ట్స్ వారు పిపిపి పద్ధతిలో చేస్తున్నారు. మనం కూడా టాటా ప్రాజెక్టులను ఆహ్వానించాము. ఇతర కొన్ని ప్రైవేటు రంగ సంస్థలు వస్తే వారిని కూడా ఆహ్వానించాము.

అఫీజ్ అనే కాంట్రాక్టర్ ఇచ్చిన డిజైన్ కూడా వారికి చూపెట్టాము. వారిని సొంత డిజైన్లతో రమ్మని అనడం జరిగింది. ఎందుకంటే, పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌లో గనుక చేయాల్సి వస్తే ఇది సెల్ఫ్ సఫిషియంట్ ప్రాజెక్టు కావాలి, రాష్ట్ర ప్రభుత్వం మీద గాని, జిహెచ్ఎంసి మీద గాని అదనంగా భారం పడకూడదనేది మన ప్రభుత్వ ఉద్దేశ్యం. దానికి టాటా ప్రాజెక్ట్స్ వారు కూడా ముందుకు వచ్చి 'నైట్ అండ్ ఫ్రాంక్' అనే రియల్ ఎస్టేట్ అంతర్జాతీయ సంస్థతో అధ్యయనం చేయించాము. ఈ కార్యక్రమాన్ని మనం గనుక చేసినట్లయితే ఇందులో ఏ మేరకు మనకు రిటర్న్ వస్తుందని వాళ్లు స్టడీ చేస్తే రియల్ ఎస్టేట్ రూపంలోనే దాదాపుగా రూ.1,700 కోట్ల వరకు వాళ్లకి, ప్రభుత్వానికి వెనక్కి వచ్చే అవకాశముంది.

ఎందుకంటే ఒక్కసారి మూసీ నదికి రెండు వైపుల రోడ్లు వేసి దానిని సుందరీకరించే ప్రయత్నం చేసినట్లయితే ప్రభుత్వ భూమిని కూడా అక్కడ అదనంగా అందులోంచి వచ్చే అవకాశముంది. అలాగే నిరుపయోగంగా ఉన్న భూమిని కూడా వినియోగంలోకి తెచ్చే అవకాశముంది. కాబట్టి ఒక సెల్ఫ్ సఫిషియంట్ ప్రాజెక్ట్ క్రింద దీనిని చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని మార్గాలు కూడా అన్వేషిస్తున్నాము. ఈ కార్యక్రమం మొత్తం చేయాలంటే అందుకు దాదాపు రూ.2,966 కోట్ల వరకు ఖర్చవుతుంది. దాదాపు 700 ఎంఎల్‌డిల ఎస్‌టిపిలు పెట్టడానికి పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది. అలాగే సుందరీకరణకు కూడా ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఎస్‌టిపిలకు కలిపి దాదాపు రూ.3,000 కోట్లు దీనిని పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్లో చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది.

ఇంతకుముందు శ్రీ కర్నె ప్రభాకర్ గారు మాట్లాడారు. హైదరాబాద్ వెంబడి ఉస్మాన్‌సాగర్ నుండి మొదలు పెడితే నాగోల్ క్రింది దాకా చూసినట్లయితే దాదాపు 52 కిలో మీటర్లు ఉన్నది. వారు చెప్పినట్లు ఈ 52 కిలోమీటర్లలో సరిపడ బ్రిడ్జెస్ లేవు. అలాగే బండ్లగూడ ప్రాంతంలో కూడా ఒక బ్రిడ్జి కావాలన్నారు. తప్పకుండా సాధ్యాసాధ్యాలు పరిశీలించి ఎన్ని బ్రిడ్జీలు వస్తాయి, ట్రాఫిక్ decongestion కూడా ఆలోచించి తీసుకుంటాము. మూసీనది సుందరీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. సాధ్యమైనంత తొందరగా రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో చేయాలని ప్రభుత్వానికి కూడా ఉన్నది. మా మేయర్ గారి సారధ్యంలో ఒక బృందం గుజరాత్‌లోని సబర్మతి front ను చూడడానికి త్వరలోనే వెళ్లబోతోంది. తప్పకుండా అందరూ వెళ్లి చూసి అక్కడ ఏ రకంగానైతే చేశారో, దానికంటే మెరుగ్గా చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నాము.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A) శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి: రంగారెడ్డి జిల్లాలోని మాడుగుల, ఆమన్‌గల్, కడ్తాల్ మండలాల్లో 20,000 మంది గీత కార్మికులు ఉన్నారు. వారిని అక్కడ గౌడ్స్ అని అంటారు. కల్లుగీత వృత్తి మీదనే 99 శాతం ఆధారపడి ఉన్నారు. వారు తాటి చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదవశాత్తు దాదాపు యాభై అడుగుల ఎత్తు నుండి క్రింద పడినప్పుడు చేతులు, కాళ్లు విరగడం, వెన్నుపూస దెబ్బతినడం వంటి ప్రమాదాలు జరుగుతుంటాయి. అందువల్ల వారి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వారికి లైసెన్స్‌లు లేవు. ఉన్న వారికి పునరుద్ధరించలేదు. వారి కోరిక ఏమిటంటే – మాకు లైసెన్స్ ఇచ్చినట్లయితే మా వృత్తిని కొనసాగించుకుంటామని చెప్పడం జరిగింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఈ కల్లు కాంపౌండ్‌లను మూసి వేయడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మళ్లీ కల్లు కాంపౌండ్‌లను తెరువడం జరిగింది. వీరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలంటే వీరికి లైసెన్సులను ఇచ్చినట్లయితే బాగుంటుంది.

అలాగే గీత కార్మికులు 50 సంవత్సరాలు వచ్చే వరకు మాత్రమే వారి వృత్తిని కొనసాగించడం జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 60 సంవత్సరాలు దాటితే తప్ప, వారికి పెన్షన్ రాదు. ప్రత్యేకంగా 50 సంవత్సరాలలోపు ఉన్న గీత కార్మికులను గుర్తించి, వారికి పెన్షన్ ఇచ్చే అవకాశం ఏమైనా ఉన్నదా అనే విషయాన్ని తెలుపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారి పిల్లలను చదివించుకోవాలన్నా, ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినా వారి కుటుంబం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. అందువల్ల వారికి లైసెన్సులు, 50 సంవత్సరాలలోపు వారిని గుర్తించి పెన్షన్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**11.40 ఉ.** (B) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: పంచాయితీరాజ్ సంస్థలో గత 20, 30 సంవత్సరాల నుండి పార్ట్‌టైమ్‌గా PTFలు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తక్కువ వేతనంతో సంవత్సరాల తరబడి గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్నప్పటికీ కూడా కొన్ని జిల్లాలలో వారిని

రెగ్యులరైజ్ చేశారు. కాని మరి కొన్ని జిల్లాలలో చేయలేదు. దేనికైనా ఒకే రకమైన పద్ధతి ఉండాలని కోరుతున్నాను.

ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాలో పంచాయితీరాజ్ సంస్థ వారికి కొన్ని సంవత్సరాలుగా ప్రతిపాదనలు పంపించినప్పటికీ కూడా, అవి ఇంతవరకు సఫలీకృతం కాలేదు. కాబట్టి ఆ పార్ట్‌టైమ్ PTFలను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్ గారికి అందజేశారు.)

శ్రీ కడియం శ్రీహరి: గౌరవ సభ్యులు తెలిపిన విషయాలను నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

(C) శ్రీ కర్నె ప్రభాకర్: చేనేత శాఖ మంత్రిగారు ఒక ఉత్తరం పంపించారు. ఆ ఉత్తరంలో చాలా స్పష్టంగా చేనేత రంగం అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఏవిధంగా కట్టుబడి ఉందో, ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తుందో వివరించారు. బయటకి చెప్పడమే కాకుండా మనం కూడా ఆచరించాలని ఆ ఉత్తరంతోబాటు మా శ్రీమతిగారికి ఒక చీర, నాకు ఒక షర్ట్ కూడా పంపించారు. నాతోపాటు బహుశా సభ్యులందరికీ కూడా పంపించి ఉంటారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

యాదాద్రి జిల్లాలో దాదాపు 30 చేనేత సహకార సంఘాలున్నాయి. వారు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. పోచంపల్లి, కోయలగూడెం, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక, గట్టుప్పల్ మొదలగు ప్రాంతాలలో చేనేత ఉత్పత్తులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇప్పుడు వారి దగ్గర దాదాపు రూ.50.00కోట్లకు పైగా ఉత్పత్తుల నిల్వలున్నాయి.

ఒక చేనేత పాలసీని తీసుకొస్తే వారికి రక్షణగా ఉంటుందనే విషయాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. చేనేత పాలసీలో భాగంగా దారాలకు 30శాతం, రంగులకు 30శాతం రాయితీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రూ.50,000 ఇచ్చే వ్యక్తిగత రుణాలను రూ.1,00,000లకు పెంచాలని కోరుతున్నాను. అదే విధంగా, వ్యక్తిగతంగా లేదా సొసైటీల ద్వారా లోన్లు తీసుకున్నవారికి వాటిని మాఫీ చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అదే విధంగా టెక్స్‌కో ద్వారా చేనేత ఉత్పత్తులను ఖరీదు చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

చేనేత ఉత్పత్తులైన దుప్పట్లు, రాజ్‌కోట్ చీరలు బయట మార్కెట్‌లో చాలా ఎక్కువ ధరలకు అమ్ముడవుతున్నాయి. వీటిని టెక్స్‌కో ద్వారా ఖరీదు చేసి మార్కెటింగ్ చేస్తే వారికి లాభదాయకంగా ఉంటుంది. అదే విధంగా దుప్పట్లను ఆసుపత్రులకు, వసతి గృహాలకు, వైట్ డ్రెస్ వేసుకునే ట్రాఫిక్ పోలీసులకు వైట్‌క్లాత్‌ను వీరి ద్వారా కొనుగోలు చేసి మార్కెటింగ్ చేసినట్లైతే చేనేత వారికి ఎంతో లాభదాయకంగా ఉంటుంది. వచ్చే బడ్జెట్‌లో రూ.300కోట్లు కేటాయించినట్లైతే వారికి భద్రతగా ఉంటుందనే విషయాన్ని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది.)

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు కర్నె ప్రభాకర్‌గారు చేనేత రంగం, సంక్షేమం గురించి మరియు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: చేనేత వస్త్రాలను వారానికి ఒకరోజు అందరూ వేసుకొని వస్తే బాగుంటుంది అధ్యక్షా.

## 2. వాయిదా ప్రతిపాదన :

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌గారు, ఇతరులు ఇచ్చినటువంటిది ఎస్సీలను, ఎబిసిడిలుగా వర్గీకరించాలని శాసనసభ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని అంగీకరింపచేసేందుకు వీలుగా కేంద్రప్రభుత్వంతో మాట్లాడేందుకు గాను ముఖ్యమంత్రి నేతృత్వంలో శాసన పరిషత్తు సభ్యుల అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలనే విషయాన్ని చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలను తిరస్కరించడమైనది.

(టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.)

(The House, then adjourned at 11.45 a.m. for 15 minutes for tea break)

12.20 మ. (తేనీటి విరామానంతరం సభ మధ్యాహ్నం 12.25కి ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

## III. లఘు చర్చ

## రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడక గదుల ఇళ్లతోపాటు, బలహీన వర్గాల గృహ నిర్మాణం గురించి

మిస్టర్ ఛైర్మన్: రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడక గదుల ఇళ్లతోపాటు బలహీన వర్గాల గృహ నిర్మాణానికి సంబంధించి ముఖ్య ఉద్దేశాలను సభకు వివరించవలసిందిగా ఉప ముఖ్యమంత్రి (విద్య) శ్రీ కడియం శ్రీహరిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నిరాశ్రయులైన ప్రజలు తలదాచుకోవడానికి ఇండ్లు నిర్మించి ఇవ్వడం కోసం చాలా కాలంగా బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం అమలవుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003 వరకు 17 లక్షల 34 వేల 826 గృహాలను నిర్మించారు. వీటికోసం పెట్టిన ఖర్చు రూ.1,805.26 కోట్లు. 2004 నుండి 2014 వరకు 24 లక్షల 91 వేల 870 గృహాలు పేదలకు నిర్మించి ఇచ్చినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. దీని కోసం పెట్టిన ఖర్చు రూ.9,075 కోట్లు. రాజీవ్ స్వగృహ క్రింద రూ.1,621 కోట్ల వ్యయంతో 12,089 ఇండ్లు, రాజీవ్ గృహకల్ప క్రింద రూ.392 కోట్లతో 37,217 గృహాలు నిర్మితమైనట్లు ప్రభుత్వ నివేదికల్లో ఉంది.

ఇంకా జిహెచ్ఎంసి పరిధిలో JNNURM క్రింద 46,519 ఇండ్లు, వాంబే పథకం ద్వారా 6,608 ఇండ్లు కట్టినట్లు రికార్డుల్లో ఉంది. అంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికే ఈ రాష్ట్రంలో 43 లక్షల 29 వేల 124 ఇండ్లు బలహీనవర్గాల కోసం నిర్మించబడ్డాయి. ఈ లెక్కన చూస్తే ఈ రాష్ట్రంలో అసలు ఇండ్లు లేని కుటుంబాలు ఉండకూడదు. కొత్తగా ఇండ్లు కట్టించాల్సిన అవసరమే ఏర్పడకూడదు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికీ లక్షలాది మంది పేదలు తమకు ఇండ్లు కావాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకుంటూనే ఉన్నారు. దీన్ని బట్టి తేలుతున్నదేమిటంటే ప్రభుత్వ లెక్కల్లో ఉన్నట్లు ఇండ్ల నిర్మాణం కాలేదన్నది అసలు వాస్తవం. అదే సమయంలో ఈ ఇండ్ల కోసం వెచ్చించబడినట్లుగా చెప్పబడుతున్న ప్రజాధనం అవినీతిపరుల జేబుల్లోకి చేరిందన్నది కూడా అంతే వాస్తవం.

ప్రజల ప్రాథమిక అవసరం నెరవేర్చాలని ప్రారంభమయిన గృహ నిర్మాణ పథకం లక్ష్యం మారి, పార్టీల కార్యకర్తలకు ప్రజాధనాన్ని దోచిపెట్టె పథకంగా మారింది. ముఖ్యంగా 2004 నుంచి 2014 వరకు జరిగిన అవినీతిని విచారిస్తే అనేక నిజాలు బయటపడ్డాయి. ఎన్ని ఇండ్లు నిర్మించామని చెప్పి బిల్లులెత్తారో అన్ని ఇండ్లు ఈ రోజు ఈ రాష్ట్రంలో లేవు. గ్రామంలోని కుటుంబాల సంఖ్య కంటే ఇండ్లు ఎక్కువగా మంజూరు చేయించుకుని బిల్లులు కాజేసిన సంఘటనలు కోకొల్లలు. మంథని నియోజకవర్గంలో కుటుంబాల సంఖ్య కన్నా 40 శాతం అధికంగా ఇండ్లు మంజూరు కావడం, వాటికి బిల్లులు కూడా చెల్లించబడటం అవినీతి ఏ స్థాయిలో జరిగిందో చెప్పడానికి ఓ ఉదాహరణ. పాలకులు, అధికారులు మిలాఖత్తై విశృంఖలంగా పాల్పడ్డ అవినీతిపై అప్పటి ప్రభుత్వమే విచారణకు ఆదేశించింది. ప్రజాధనం నిస్సిగ్గుగా దోచేయబడిందని ఎంక్వైరీలో వెల్లడైంది. దీంతో పాటు థర్డ్ పార్టీ ఎంక్వైరీ కూడా జరిగింది.

2004-14 మధ్య కాలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అవినీతికి సంబంధించి 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీరిలో 122 మంది అధికారులు, 113 మంది మధ్య దళారులు, రాజకీయ నాయకులు ఉన్నారు. ఒక జడ్పీటీసి, ముగ్గురు ఎంపిటీసీలు, 14 మంది సర్పంచులు, ముగ్గురు సింగిల్ విండో చైర్మన్లు ఈ అవినీతిలో భాగం పంచుకున్నట్లు గత ప్రభుత్వమే తేల్చింది. లక్షా 94 వేల 519 మంది అనర్హులు ఇండ్లు పొందినట్లు తేలింది. ఈ అనర్హులలో ఒక లక్ష, 4 వేల మందికి, రూ.235.90 కోట్ల రూపాయలు చెల్లించారు. 512 మంది గృహ నిర్మాణ శాఖ అధికారులను ఏకంగా ఉద్యోగాల నుంచి తొలగించారు. మరో 140 మందిని సస్పెండ్ చేశారు. వీరిలో 122 మందిపై ఆరోపణలు రుజువై శిక్షలు పడ్డాయి. రూ.2.86 కోట్లను వారి వద్ద నుండి రికవరీ చేశారు. సమైక్య రాష్ట్రంలో విస్తృతస్థాయిలో జరిగిన ఈ అవినీతి వివరాలు పూర్తిగా బయటకు రావాలనే ఉద్దేశ్యంతో మేము ప్రభుత్వంలోకి రాగానే 2014 జూలై 26న సిఐడి విచారణకు ఆదేశించాము. విచారణ కొనసాగుతున్నది.

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతిపై విచారణ జరుగుతున్న సందర్భంలో నిజంగానే ఇల్లు కట్టుకున్న పేదలకు అన్యాయం జరగవద్దని మేము భావించాము. అందుకే ఇందిరమ్మ ఇళ్లపై సర్వే చేసి, వాస్తవంగా ఇండ్లు కట్టుకున్న వారిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించాము. రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పర్యటించి 1,19,000 మంది బోగస్ లబ్ధిదారులున్నారని, 2,46,170 మంది నిజంగానే ఇండ్లు కట్టుకుంటున్నట్లు తేలింది. ఇందులో 56,059 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. 2 లక్షల 4 వేల ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. వీటికి ఎప్పటికప్పుడు డబ్బు చెల్లిస్తున్నాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లకు 369.48 కోట్ల రూపాయలు చెల్లించాము. ఇందిరమ్మ ఇళ్లన్నీ పూర్తయిన తరువాత రూ.1,159.85 కోట్లు చెల్లించవలసి ఉంటుంది. వీటిని చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 2014కు ముందు మంజూరై ఇంకా నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు కూడా ప్రస్తుత ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తున్నదనే వాస్తవాన్ని సభ ముందు ఉంచుతున్నాను.

ప్రజాపోరాటం ద్వారా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో పేదల నిజమైన అవసరాలు తీర్చే విధంగా గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించాలని, రాజకీయ అవినీతికి అవకాశం లేకుండా దానిని అమలు చేయాలని సంకల్పించాము. ఒక్క గదిలో కుటుంబ సభ్యులంతా కలిసి నివసించాల్సి రావడం చాలా ఇబ్బందికరం. ఇటువంటి ఇంట్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలు వర్ణనాతీతం.

ఈ పరిస్థితి ఉండకూడదనే ఎన్నికల మానిఫెస్టోలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చాం. ప్రభుత్వం కొంత ఇచ్చి, లబ్ధిదారులు కొంత సమకూర్చుకుని ఇండ్లు నిర్మించుకునే పద్ధతికి మా ప్రభుత్వం పూర్తిగా స్వస్తి పలికింది. లబ్ధిదారుల మీద ఒక్క పైసా భారం పడకుండా ఉండే విధంగా ఈ పథకం రూపొందించాము. ఇంటిని నిర్మించి ఇచ్చే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంది. దీనివల్ల బలహీన వర్గాల గృహ నిర్మాణానికి అయ్యే ఖర్చు గతంలో ప్రభుత్వాలు పెట్టిన ఖర్చుతో పోల్చి చూస్తే ఎన్నో రెట్లు పెరిగింది. 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే డబుల్ బెడ్ రూం ఇండ్లకు గ్రామాల్లో 5 లక్షల 4 వేల రూపాయలు, పట్టణాల్లో 5 లక్షల 30 వేల రూపాయలు, జిహెచ్ఎంసి పరిధిలో ఏడు లక్షల రూపాయల చొప్పున కేటాయించాము.

గతంతో పోలిస్తే ఇండ్ల నిర్మాణం కోసం చేసే వ్యయం చాలా ఎక్కువవుతోంది. అందుకే బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటు, వివిధ ఆర్థిక సంస్థల సహకారాన్ని కూడా తీసుకుంటున్నాము. ఇండ్ల నిర్మాణం కోసం కావలసిన రూ.17,660 కోట్లను ప్రభుత్వం సమకూర్చుకున్నదని సభకు తెలియజేస్తున్నాను. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రూ.1433 కోట్లను కేటాయించాము. కేంద్రం నుంచి కూడా గృహ నిర్మాణ పథకాలకు రూ.333 కోట్లు వచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.1,766 కోట్లను సమకూర్చగా, హడ్కో గత ఏడాది రూ.3,344.76 కోట్లు, ఈ ఏడాది రూ.12,549 కోట్ల రూపాయలు... మొత్తం రూ.15,893.76 కోట్ల రూపాయలు అందించడానికి అంగీకరించింది. మొత్తం రూ. 17,660.40 కోట్లు ఇండ్ల నిర్మాణం కోసం సిద్ధంగా ఉన్నాయనే విషయం ఈ సభకు తెలియజేస్తున్నాను. తెలంగాణ వచ్చేనాటికి గత ప్రభుత్వాలు ఇండ్ల నిర్మాణం కోసం రూ.11,000 కోట్లు ఖర్చు చేస్తే, రెండున్నర ఏళ్లలోనే మేము రూ.17,660 కోట్లు కేటాయించాము.

బలహీన వర్గాల గృహ నిర్మాణ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్ని లోతుగా విశ్లేషిస్తే ... పేదలకు జరిగిన మేలు పెద్దగా లేదని అర్థమవుతున్నది. ప్రభుత్వం ఇండ్లు కట్టించి ఇచ్చిందన్న పేరేకాని, భారమంతా బలహీన వర్గాలపైనే పడింది. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం పెట్టిన ఖర్చుకన్నా లబ్ధిదారులు పెట్టుకున్న ఖర్చే ఎక్కువ. గృహ నిర్మాణ పథకాలను మొదటినుంచి గమనిస్తే ఇదే విషయం నిరూపణ అవుతుంది. 1974 ప్రాంతంలో హట్టింగ్ స్కీం (గుడిసెల పథకం) అమలులో ఉండేది. అప్పుడు గుడిసెల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చిన మొత్తం 400 రూపాయలు. 1978 వచ్చేనాటికి సెమీ పర్మనెంట్ హౌజ్‌స్కీం క్రింద వెయ్యి రూపాయలిచ్చారు. 1983లో పక్కా ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభమయింది. ఇక్కడి నుంచి ప్రభుత్వం కొంత సబ్సిడీగా ఇస్తే, మిగతా ఖర్చంతా లబ్ధిదారుడే భరించే పద్ధతి అమలులోకి వచ్చింది. 1983లో గ్రామీణ ప్రాంతంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి నిర్ణయించిన ఖర్చు ఆరువేల రూపాయలు. ఇందులో రూ.2,750 ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. బ్యాంకు రుణం రూపంలో మూడు వేలరూపాయలు, వాటాధనం క్రింద రూ.250, మొత్తం రూ.3,250ల భారం లబ్ధిదారుడు భరించాలి. అంటే ఇంటి నిర్మాణ ఖర్చులో 54 శాతం లబ్ధిదారుడు భరిస్తే, ప్రభుత్వం భరించింది కేవలం 46 శాతం. రానురాను లబ్ధిదారుడి మీద భారం పెరుగుతూ పోయింది. 2004 సంవత్సరంలో యూనిట్ కాస్ట్ రూ.22,500. ఇందులో ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ రూ.7,000. లబ్ధిదారుడు భరించినది రూ.15,500. అంటే లబ్ధిదారుడు భరించినది 68.8 శాతం కాగా, ప్రభుత్వం భరించినది కేవలం 31.2 శాతం.

2014లో నిర్ణయించిన యూనిట్ రూ.70,000. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ.20,500. లబ్ధిదారుడు భరించినది రూ.49,500. అంటే అతనిమీద పడిన భారం 70.7 శాతమయితే, ప్రభుత్వం భరించినది కేవలం 29.3 శాతం. ఇక ఎస్సీలకు లక్ష రూపాయలతో, ఎస్టీలకు లక్షా ఐదు వేల రూపాయలతో ఇండ్లు కట్టించామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్నది. కాని ఎస్సీ, ఎస్టీల విషయంలో కూడా ఇదే విధంగా ఎక్కువ భారం లబ్ధిదారులమీదే పడింది. ఎస్సీల విషయంలో ఇంటికి లక్షరూపాయలు యూనిట్ కాస్ట్ అయితే, అందులోప్రభుత్వం భరించింది కేవలం రూ.20,500 మాత్రమే. మిగిలిన రూ.79,500 భాకక లబ్ధిదారుడి మీదే పడింది. అంటే ఎస్సీ లబ్ధిదారులు 79.5 శాతం భరిస్తే, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ కేవలం 20.5 శాతం మాత్రమే.

ఎస్టీల విషయంలోనూ ఇదే విధానం అమలు జరిగింది. లక్షా ఐదు వేల రూపాయల యూనిట్ కాస్ట్‌లో లబ్ధిదారుడి మీద వేసిన భారం రూ.84,500 అయితే, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ రూ.20,500. అంటే 80.47 శాతం భాం ఎస్టీ లబ్ధిదారుడి మీద పడితే, ప్రభుత్వం పంచుకున్న భారం కేవలం 19.53 శాతం. 1983 నుండి 2014 వరకు గ్రామీణ ప్రాంతంలో బలహీన వర్గాల ప్రజలు తమ ఇంటి కోసం అయిన ఖర్చులో 72 శాతం తామే భరిస్తే, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇచ్చింది కేవలం 28 శాతం. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఈ విధంగా ఉంటే, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులపై పడిన భారం మరింత ఎక్కువ. 1983 నుంచి 2014 వరకు పట్టణ ప్రాంతపు లబ్ధిదారులపై పడిన భారం 90 శాతం కాగా, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ కేవలం 10 శాతం

మాత్రమే. మొత్తం మీద చూస్తే ప్రజలే ఎక్కువ భారం మోసి ఇండ్లు కట్టుకుంటే ప్రభుత్వాలు కట్టిస్తున్నట్లు ప్రచారం జరిగింది.

ఈ విషయం అర్థం చేసుకోలేకపోయిన పేదలు ప్రభుత్వం తమకు ఇల్లు కట్టిస్తుందనే ఆశతో ముందుకి వచ్చారు. ఎక్కువ భారం వారే మోసి, అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అసలుకు వడ్డీ కూడా తోడై మోయలేని భారంతో పేదలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. బ్యాంకురుణాలు మిత్తి వసూలుచేయడం కోసం ప్రభుత్వాధికారులు వారి ఇంటి దర్వాజాలను ఊడదీసుకుపోవడం, అధికారులు వస్తున్నారంటేనే ప్రజలు ఇండ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడం లాంటి సంఘటనలెన్నో మనమంతా చూశామనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గృహ నిర్మాణ పథకం పేదలకు నిలువ నీడ కల్పించాల్సింది పోయి, వారిని రుణగ్రస్తులను చేసి, అవమానాలపాలు చేసే పథకంగా మారింది.

ఇటువంటి కష్టం ఇక మీద పేద ప్రజలకు కలుగకూడదనే మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. రెండు బెడ్ రూముల ఇండ్ల నిర్మాణంలో ఒక్క పైసా భారం కూడా పేదలపై వేయకుండా వంద శాతం ప్రభుత్వ ఖర్చుతోనే ఇంటిని నిర్మించి ఇస్తున్నాము.

ఈ సందర్భంలో సభ గమనించవలసిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ పథకం అవినీతిపరుల పాలైతే మునుపటి కన్నా ఎక్కువ మొత్తం ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తం ప్రక్రియలో ఎన్నో సంస్కరణలు చేపట్టింది. అవినీతికి అవకాశం లేకుండా, కట్టుదిట్టమైన నిబంధనలు రూపొందించింది. ఎంపిక పూర్తి పారదర్శకంగా జరిగేలా విధివిధానాలు రూపొందించాము. ఇదివరకటి మాదిరిగా ఇన్‌చార్జి మంత్రి కోటా, ఎమ్మెల్యే కోటా అనే కోటా పద్ధతిని రద్దు చేశాము. దీని ద్వారా రాజకీయ జోక్యాన్ని పూర్తిగా నివారించాము. ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాలను ఎమ్మెల్యే ఎంపిక చేస్తే, గ్రామాల్లోని లబ్ధిదారులను కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం నిర్ణయిస్తుంది. మొదట దరఖాస్తులను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ఆ తరువాత గ్రామసభలో ప్రజల మధ్య చర్చించి, ప్రజల ఆమోదంతోనే లబ్ధిదారులను ఎంపిక చేసే పద్ధతిని పాటిస్తున్నాము. గ్రామానికి మంజూరు చేసిన ఇండ్ల సంఖ్యకన్నా ఎక్కువ దరఖాస్తులు వచ్చినప్పుడు లాటరీ పద్ధతిని అనుసరిస్తున్నాము.

ఇండ్ల నిర్మాణం తగిన నాణ్యతా ప్రమాణాలతో జరగాలి. ప్రభుత్వం ఆశించిన ఆదర్శం నెరవేరాలి. ఇందుకోసం నిర్మాణ సామర్థ్యం, అనుభవం ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు ఇండ్ల నిర్మాణం అప్పగించాలని కలెక్టర్లను కోరాము. డబుల్ బెడ్ రూం ఇండ్లకాలనీల కోసం అవసరమైన స్థలాలను కలెక్టర్లు ఇప్పటికే ఎంపికచేశారు. మొత్తం 2 లక్షల 60 వేల ఇండ్లు మంజూరు చేశాము. టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్నది. 14,224 ఇండ్లకు టెండర్లు ఖరారయ్యాయి. 1,217 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. ప్రజలు నివాసం ఉంటున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం 9,588 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఇక్కడొక వాస్తవం సభ ముందు పెట్టదలచుకున్నాను. డబుల్ బెడ్ రూం ఇండ్ల టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు వెనకడుగు వేస్తున్నారు. దీనికి రెండు కారణాలున్నాయి. ఒకటి.. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, నీటిపారుదల ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం లాంటి పనులు ఉధృతంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలోని ఎక్కువ వర్కింగ్ ఏజెన్సీలు ఈ పనుల్లోనే ఉన్నాయి. రెండో కారణం ... డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో ఎక్కువ లాభం ఉండే అవకాశం లేదని కాంట్రాక్టర్లు వెనకడుగు వేస్తున్నారు.

అయినా, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు ప్రారంభించింది. ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నాము. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి కావలసిన ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా సిమెంటును 230 రూపాయల ధరకే ఇచ్చేటట్లు 31 కంపెనీలతో ఒప్పందం చేసుకున్నాము. అనుకున్న ప్రకారం ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉన్నది. ఆత్మగౌరవం నిలబెట్టుకునేందుకు సాధించుకున్న స్వరాష్ట్రంలో, పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా నివాసగృహాలను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉన్నదని సవినయంగా సభకు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప, రెండు పడక గదుల ఇళ్లు మరియు బలహీన వర్గాల గృహ నిర్మాణం అనే అంశంపై లఘు చర్చను ప్రారంభించవలసిందిగా గౌరవసభ్యులు మరియు ఎల్‌ఓపి శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: ఈ అంశంపై నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గృహ నిర్మాణశాఖ మంత్రిగారి తరఫున ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు మాట్లాడుతూ 2003 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ

హయాంలో పదిహేడు లక్షల ఇళ్లు నిర్మించినట్లు చెప్పారు. తరువాత అధికారం చేపట్టిన మా ప్రభుత్వం 2008-2013 మధ్య కాలంలో ఇరవై నాలుగు లక్షల ఇండ్లను నిర్మించినట్లు తెలిపారు. మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం మేము నిర్మించిన ఇళ్లసంఖ్య 19,23,517.

**12.40 మ.** రెండు లక్షల తేడా ఉంది. ఇది కూడా హౌసింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన స్టేటుమెంటే. ఈ సందర్భంగా మీదృష్టికి తీసుకొచ్చేదేమంటే – ఇళ్లు లేని పేద వాళ్లందరికీ ఇళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మీరు కూడా ఒప్పుకుంటున్నారు, ఒక మంచి ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీముని ప్రవేశపెట్టిందని. సాచ్యురేషన్ మోడ్‌లో ఈ స్కీముని టేకప్ చేశాం, అంటే ఎవరికైతే ఇల్లు లేదో వాళ్లంతా దరఖాస్తు పెట్టుకోండి, ఎమ్మెల్యే కోటా, ఎంపీ కోటా, మినిస్టర్ కోటా, ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కోటా అని కాకుండా అర్హులైన వాళ్లందరూ అప్లికేషన్ పెట్టుకోండని చెప్పాం. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ కమిటీలను ఏర్పాటు చేశాం. ఆ కమిటీలో సర్పంచు, ఇతరులు సభ్యులుగా ఉండి గ్రామ సభలలో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేసే వాళ్లు. 19లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశాం. 2003–04 చివర్లో మరో పది లక్షల ఇళ్లను అదనంగా మంజూరు చేయడం జరిగింది. తర్వాత కొత్తగా తెలంగాణ రాష్ట్రం వచ్చింది, ప్రభుత్వం మారింది. టిఆర్‌యస్ తన ఎలక్షన్ మేనిఫెస్టోలో ఏమి చెప్పారంటే – ఇన్ని లక్షలు అని చెప్పకుండా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.3.5లక్షలకు పైగా ఖర్చు చేసి ఐదేళ్ల కాలంలో పది లక్షల ఇళ్లు కట్టిస్తామని టార్గెట్ పెట్టుకున్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల చొప్పున ఐదేళ్ల కాలంలో పది లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని తమ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పారు. అయితే అవకతవకలు జరిగాయని ఎంక్వయిరీ చేసినట్లు మీరు చెప్పినారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనే చర్యలు కూడా తీసుకున్నాము. ఇప్పుడు మీరు పెట్టిన పెన్షన్ స్కీము, షాదీ ముబారక్ స్కీము గురించి నిన్న సభలో చర్చించుకున్నాము. షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ పథకాన్ని కొంతమంది మిస్‌యూజ్ చేశారు. కనుక దానిమీద ఎంక్వైరీ చేసి వారిని శిక్షించాలి. దాన్ని ప్రభుత్వం చూసుకుంటుంది. వాటిని ఏ ప్రభుత్వాలూ సమర్ధించవు. కాబట్టి ఒకవేళ 99లక్షల ఇళ్ళు కట్టేటప్పుడు ఎక్కడైనా అవకతవకలు జరిగినప్పుడు, లేకపోతే అదనంగా ఇళ్ళు నిర్మించినప్పుడు ఎంక్వైరీ పెట్టి వాళ్ళనుండి రికవరీ అయినా చేయాలి. లేకుంటే తెలంగాణ బిడ్డలు కదా, అర్హులున్నారైతే వాళ్ళకి మినహాయింపు ఇవ్వండి. లేకుంటే వాళ్ళని శిక్షించండి. దాదాపు రెండున్నర సంవత్సరాలు అయిపోయిన తరువాత ఎంక్వైరీ అంటున్నారు.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కుటుంబ సమగ్ర సర్వే అన్నారు. కేవలం 24 గంటల్లో అంటే ఒక్కరోజులో చేసి ఎంతమంది ఇళ్ళు లేనివారో మీరే తెలియజేశారు. సుమారు పదిలక్షలమంది ఇళ్ళు లేనివాళ్ళు రాష్ట్రంలో ఉన్నారని మీరే మీ సమగ్ర సర్వేలో తేల్చారు. ఇప్పుడు మేము అనేదేమంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరున్నా ఉండనీ, ఎంత పెద్దవారైనా ఉండనీ, మీరు అధికారంలోకి వచ్చి ఇప్పుడు రెండున్నర సంవత్సరాలైంది, మీరు చర్యలు తీసుకుంటే మేము వద్దన్నామా? మేమెక్కడైనా ధర్నా చేసినామా? మా కోరిక ఒక్కటే అర్హులైనవాళ్ళు ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, బి.సిలు ఉన్నారు. మైనారిటీలైతే గ్రామాల్లో తక్కువగానే ఉంటారు. అర్హులైన వాళ్ళకు ఇచ్చేయండి. పాపం వాళ్ళ ఘోష ఎందుకు తీసుకుంటారు? దాదాపు రెండున్నర సంవత్సరాలు వాళ్ళు తిరిగి, తిరిగి చెప్పులు అరుగుతున్నాయి. ఇప్పుడు డిపార్టుమెంట్ కూడా అబాలిష్‌అయిపోయింది. ఎక్కడ బిల్లు తీసుకోవాలో కూడా తెలియకుండా పోతున్నది. అలాంటి సమయంలో ప్రభుత్వం మారగానే పదిలక్షల ఇళ్ళకు ఒక ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్ ప్రకారం నాట్‌స్టార్టెడ్ ఎన్ని ఉన్నా ఆపేశారు. సుమారు నాలుగు లక్షల ఇళ్ళ వరకూ ఆసంఖ్య వచ్చింది. జిల్లా కలెక్టర్‌గారి ద్వారా ఎంక్వైరీ చేస్తే చివరికి నాలుగున్నర లక్షల ఇళ్ళు బేస్‌మెంట్ వరకూ కానీ, రూఫ్ లెవల్‌లో కానీ కొన్ని ప్లాస్టర్ లెవల్‌లో కానీ ఉన్నాయని జిల్లా కలెక్టర్లే నివేదిక ఇచ్చినారు. ఈ నాలుగున్నర లక్షల ఇళ్ళకూ కేవలం రూ.330కోట్ల బిల్లు మాత్రమే చెల్లించామని మీరే అంటున్నారు. ఎందుకింత నిర్లక్ష్యం? హౌసింగ్‌కు మీరిచ్చిన టార్గెట్‌కు, ఇదే సభలో గత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి ఏమన్నారంటే మొత్తం రెండు లక్షల అరవై వేల రెండు పడకగదుల ఇళ్ళు కట్టిస్తామని స్టేట్‌మెంట్‌లోకూడా చెప్పారు. దాంట్లో గ్రామీణ ప్రాంతాల్లో ఒక లక్షా అరవైవేలు, పట్టణ ప్రాంతాల్లో ఒక లక్ష ఇళ్ళు కట్టిస్తామన్నారు.

హైదరాబాద్‌లో ఐ.డి.హెచ్ కాలనీలో రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. దానికి ప్రస్తుతం గౌరవ ముఖ్యమంత్రిగారు మళ్ళీ శంకుస్థాపన చేసి 300 ఇళ్ళవరకూ పూర్తిచేసినారు. ఇప్పుడు మూడురోజుల క్రితం ఎర్రవెల్లి, నర్సంపేటలో 500 వరకూ ఇళ్ళను పూర్తిచేసినారు. మొత్తం కలిపి 900 ఇళ్ళను పూర్తిచేశారు. మీరిక్కడ 12,000 వరకూ పూర్తవుతున్నదని చెప్తున్నారు కానీ నిర్మాణాలు పూర్తిచేసి ఆ గృహాల్లో నివసించడానికి పోయినవాళ్ళ సంఖ్య కేవలం 900. అయిదు

సంవత్సరాల్లో పదిలక్షలనీ, ఒక సంవత్సరంలో రెండులక్షల అరవైవేలు అన్నారు. ఈ రెండు లక్షల అరవైలో కనీసం 50 శాతమైనా 1,30,000 అయినా పూర్తిచేయాలి. కానీ కేవలం 1200 పూర్తిచేశామని తమరు చెప్తున్నారు. తమ లెక్కల ప్రకారం, పేపర్లో పెద్ద పెద్దగా ప్రకటనలు కూడా ఇచ్చారు. 900 పూర్తిచేయడం, అదికూడా ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో కావడం గొప్పతనమా సార్! మరి ఒక కాంట్రాక్టర్ కె.సి.ఆర్‌గారి నియోజకవర్గంలో దొరుకుతారు, 500 ఇళ్ళకు ఒక కాంట్రాక్టర్ రెడీగా ఉన్నారు, మరి వేరే గ్రామీణ, పట్టణ ప్రాంతంలో, హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్ జిల్లాలలో కాంట్రాక్టర్లు ఎందుకు లేరు సార్? వరంగల్ ఉప ఎన్నికలలో ఏమన్నారు ? మూడునెలల్లో శంకుస్థాపన చేయడానికి నేనే వస్తానని గత సంవత్సరం నవంబర్ నెలలో ముఖ్యమంత్రిగారు వరంగల్ ఉప ఎన్నికలలో చెప్పడం జరిగింది. ఏమైంది అధ్యక్షా! అంటే ఒక సంవత్సరం ఒక నెల దాటింది. నేనేమంటున్నానంటే బీదవాళ్ళకు సంబంధించింది రెండు పడక గదుల ఇళ్ళు. అది ధనవంతులకు సంబంధించింది కాదు. ఒక సంవత్సరం ఇరిగేషన్‌లో కొంచెం బిజీగా ఉన్నందున ఆలస్యమైందంటే ఫరాక్ లేదు. కానీ ఇది ఫరాక్ పడుతుంది. ఈ కుటుంబాలు ఎండలో ఎండుతున్నారు. వర్షంలో నానుతున్నారు. చలిలో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి బీద కుటుంబాలకు సంబంధించిన దాంట్లో తమరు ఏం చేసినారు? మొదటి సంవత్సరం బడ్జెట్ ఎంత ఇచ్చినారు? మీరే చూడండి. హౌసింగ్‌కు ముఖ్యమైన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామని చెప్పి మొదటి సంవత్సరం రూ.873కోట్లు కేటాయిస్తామని చెప్పి ఎంత రిలీజ్ చేశారు? అలాగే 2016-17 బడ్జెట్‌లో మాత్రం ఒక్క నయాపైసా కేటాయించలేదు. అప్పుడు ఏమన్నారంటే తాము గృహనిర్మాణాల కోసం ప్రత్యేకంగా లోన్ తీసుకుంటామని హామీ ఇచ్చినారు. 2,60,000 ఇళ్ళు పూర్తికావాలంటే రూ.17,000కోట్లు కావాలని తమరే తమ స్టేట్‌మెంట్‌లో అన్నారు. మీరిచ్చిన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంలో 10,00,000 ఇళ్ళు పూర్తి కావాలంటే రూ.70,000 కోట్లు కావాలి. అంటే ఎన్నికలలో గెలవడానికి ప్రజల్ని మభ్యపెట్టి, మోసంచేసి, ప్రజలకు హాత్ మే హాతెలి మే జన్నత్ బతాకర్ .. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఆ బీదవాళ్ళకు అన్యాయం చేయకండి. ఇంక వేరే కార్యక్రమాలకు కొద్దిగా ఆలస్యం చేసినా పరవాలేదు కానీ ఇలాంటి ఇళ్ళులేని బీదవాళ్ళకు సంబంధించిన దయచేసి మీరు స్పెసిఫిక్‌గా చెప్పండి.

ఈ 2,60,000 ఇళ్ళ నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని మీరే అంటున్నారు. మరి కాంట్రాక్టర్ రాకుంటే గౌరవ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో ఎలా తయారయ్యింది? మిగతా చోట్ల కాంట్రాక్టర్లు ఎందుకురారు? ఈ రెండిటి మధ్యలో తేడా ఏంటి? ఉప ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు. మీ దగ్గర కూడా రావాలి కదా. హౌసింగ్ మినిస్టర్‌గారున్నారు, మీ దగ్గర కూడా రావాలి కదా. కాంట్రాక్టర్ ఎందుకు రావడంలేదు? అసలు ఇళ్ళు ఎందుకు పూర్తి కావడంలేదు? రూ.17,000కోట్లు మీ దగ్గర ఉన్నాయంటున్నారు. ఆ డబ్బులు ఏ బ్యాంకు ఇచ్చింది? బడ్జెట్‌లో రూపాయి లేదు. బడ్జెట్‌లో మీరు పెట్టలేదు కూడా. నాబార్డు ఇస్తోందా, హడ్కో ఇస్తోందా, ఎవరిస్తున్నారో సోర్సెస్ చూపించండి. మన లక్ష్యం 2,60,000 ఇళ్ళు ఒక సంవత్సరంలో పూర్తి కావాల్సి ఉంది. కానీ మూడు సంవత్సరాలవుతోంది. ఇంకా కాలేదు. కాబట్టి మీ టార్గెట్ పది లక్షల ఇళ్ళు ఎప్పటివరకూ పూర్తిచేస్తారు. అదేవిధంగా 2,60,000 ఇళ్ళు మీరు ఎప్పటివరకూ పూర్తిచేస్తారు. కాంట్రాక్టర్ లేకుంటే వేరే రాష్ట్రం నుంచి ఎక్కడి నుంచి తీసుకువస్తారో తీసుకొచ్చి వాటిని పూర్తి చేసి బీదవాళ్లను ఆదుకోవాలి.

రెండోది – మీరన్న విధంగా 4,50,000 ఇళ్ళను పూర్తిచేసి వాళ్ళకు ఇస్తామన్నారు. మాకు అభ్యంతరం లేదు. దయచేసి గ్రీన్‌ఛానెల్‌లో పెట్టి దాన్ని సత్వరమే పూర్తి చేయండి. వాటిలో కొందరివి బేస్‌మెంట్, స్లాబ్ అయిపోయాయి. దానిని పూర్తిచేసి ఆ బీదవాళ్ళని మీరు ఆదుకుంటారని మీద్వారా మనవి చేస్తూ మరీ ముఖ్యంగా ఏదైనా అవకతవకలు చేసిన వాళ్ళమీద మీరు ఏ చర్యలు తీసుకున్నా మేము మీకు సపోర్టుగా నిలబడతాము. అందులో ఎంత పెద్ద వ్యక్తి ఉన్నా కానీ, ఎవరు తప్పు చేసినారో, ఎందుకంటే మా కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటా ఎవరికీ ఇచ్చే అధికారం లేకుండేది. ఎందుకంటే విలేజ్ కమిటీ డిసైడ్ చేసింది. జడ్.పి.టి.సి, యం.పి.టి.సి, సర్పంచ్‌ల మీద చర్య తీసుకున్నట్లు ఆల్‌రెడీ ఇందులో ఇచ్చారు.

ఆ కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మీ పార్టీలోనే ఉన్నారు. మొత్తం యంపిపిలు, యంపిటిసిలు, జడ్‌పిటిసిలు మీ పార్టీలోనే చేరారు. దొంగపనులు చేసిన వాళ్లంతా మీ పార్టీలో చేరారు, ఒరిజినల్‌గా ఉన్నవాళ్లు మాపార్టీలో మిగిలిపోయారు, కాబట్టి ఈరోజు అది మీకే వర్తిస్తుంది.

(అంతరాయం)

యస్, ఆన్ రికార్డు చెబుతున్నాను, వాళ్ల మీద కేసులున్నాయి. ఈరోజు ఒక కేసు స్టడీగా నేను చెబుతాను. దోమకొండ సంస్థానానికి చెందిన ఒక మహిళా సర్పంచు మీద కేసు వేశారు. మీమీద పెట్టిన కేసు రద్దు కావాలంటే మీరు కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి టిఆర్‌యస్‌లో చేరాలని ఫోర్సిబుల్‌గా చేర్పించారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఆన్ రికార్డ్ చెబుతున్నాను. సర్పంచు డూప్లికేట్ చెక్కులు ఇచ్చాడని కేసు బుక్ అయింది, డిపిఓ యాక్షన్ తీసుకుంటున్నారని ఒక దినపత్రికలో ముందు రోజు వస్తుంది, వెంటనే ఆ తర్వాత రోజున సదరు సర్పంచు టిఆర్‌యస్ కండువా కప్పుకుంటాడు. జిల్లాపరిషత్ ఛైర్మన్ మీద యాక్షన్ తీసుకోవాలని రాగానే, ఆ తర్వాత రోజు టిఆర్‌యస్ కండువా కప్పుకుంటాడు. కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరు ఐదు ఇళ్లు తీసుకున్నారని మీరు అంటున్నారు కదా, వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి. వాడు ఎంత పెద్ద వాడైనా సరే యాక్షన్ తీసుకోండి. మాపార్టీ వాడైనా యాక్షన్ తీసుకోండి.

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ యల్ఓపి గారిని మాట్లాడనీయండి, వారు కొన్ని ఆరోపణలు చేశారు కదా, వారు మాట్లాడుతున్నప్పుడు మేము కామ్‌గా కూర్చున్నాం. నేను మాట్లాడినపుడు కూడా అంతే కామ్‌గా వారు కూర్చోవాలని కోరుతున్నాను. వాస్తవాలన్నీ సభ ముందు ఉంచుతున్నాను. అప్పుడు మీరు కూడా సహకరించాలి. రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప ....

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: సార్, నేను చెప్పాల్సింది ఇంకా పూర్తి కాలేదు, దయచేసి పది నిముషాలు టైము ఇవ్వండి, కన్‌క్లూడ్ చేస్తాను.

మిస్టర్ ఛైర్మన్: కన్‌క్లూడ్ చేయమని చాలాసార్లు చెప్పాను, కన్‌క్లూడ్ చేయకుండా వేరే సబ్జెక్టుకి వెళుతున్నారు. దయచేసి త్వరగా పూర్తి చేయండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అవకతవలకు పాల్పడిన వాళ్లు ఏ పార్టీకి చెందిన వాళ్లయినా ఉండనీయండి, యంపిటిసిలు, జడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి ఎవరైనా ఉండనీయండి, మీరు వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి. ఇప్పుడు మీ ప్రభుత్వం ఉంది, ఏజన్సీ మీ చేతుల్లో ఉంది, ఎంక్వైరీ చేసి యాక్షన్ తీసుకోండి. కేవలం ఒక్క రోజులోనే కుటుంబ సమగ్ర సర్వే చేసినపుడు ఈ రెండున్నర సంవత్సరాలలో నాలుగున్నర లక్షల మందిని సర్వే చేయలేకపోయారా? ప్రభుత్వానికి ఆ సామర్థ్యం లేకుండా పోయిందా? ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా యాక్షన్ తీసుకోండి. తక్షణమే వివిధ దశలలో ఉన్న ఆ నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించండి, వాటికి సంబంధించి ఆల్‌రెడీ కలెక్టర్లు రిపోర్టులు ఇచ్చారని చెబుతున్నారు. దయచేసి పేదవారికి ఇళ్లు ఇవ్వండి, ధనవంతులను కట్ చేయండి, మేమేమీ అనడం లేదు. కాంట్రాక్టర్లకి ఇంతకు ముందు బిల్లులు చెల్లించండి. పది లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతాం, ఇది మా ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామని మీరే చెప్పారు. ఈ సంవత్సరం 2.60లక్షల ఇళ్లు కడతామన్నారు, ఇక రెండు నెలలు మాత్రమే మిగిలి ఉంది, ఎప్పటి వరకు కంప్లీట్ చేస్తారు? వీటికి ఎక్కడి నుంచి డబ్బులు తీసుకొస్తారు? మాదగ్గర డబ్బులున్నాయని అంటున్నారు, డబ్బులున్నపుడు రైతుల రుణ మాఫీ ఎందుకు చేయడం లేదు? దయచేసి ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, గౌరవ యల్ఓపి గారు స్వీపింగ్ రిమార్క్స్ చేస్తూ – తప్పులు చేసిన కాంగ్రెస్ నాయకులంతా ఇప్పుడు టిఆర్‌యస్‌లో చేరారు, దొంగలంతా ఇక్కడ పోగయ్యారనే విధంగా వారు చెప్పారు. టిఆర్‌యస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, వరంగల్ జిల్లాలో టిఆర్‌యస్ పార్టీకి చెందిన జడ్‌పిటిసి తప్పు చేస్తే చర్యలు తీసుకొని అతని పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేసిన పార్టీ టిఆర్‌యస్ పార్టీ. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హయాంలో హౌసింగులో ఎన్నో అవకతవకలు జరిగాయని ఇప్పుడే చెప్పారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సర్పంచ్ మీద గానీ, యంపిటిసి మీద గానీ, జడ్‌పిటిసి మీద గానీ చర్యలు తీసుకున్నట్లు ఒక్క ఉదాహరణ చూపండి. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత వరంగల్ జిల్లాలో టిఆర్‌యస్ పార్టీకి చెందిన జడ్‌పిటిసి తప్పు చేస్తే అతని పార్టీ సభ్యత్వాన్నే రద్దు చేయడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: సార్ అవకాశం ఇవ్వండి. వాళ్లు అడిగిన దానికి సమాధానం చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్: క్లారిఫికేషన్స్‌కి అవకాశం వస్తుంది, అప్పుడు చెప్పండి.

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాంతంలో దాదాపుగా 45లక్షల ఇళ్లు కట్టినట్లుగా రికార్డుల్లో చూపెడుతున్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకున్న కుటుంబాలే 83లక్షలు ఉన్నప్పుడు, ఆల్‌రెడీ 45లక్షల ఇళ్లు కట్టి ఉన్నట్లయితే, అసలు ఈనాడు ఇళ్లు కట్టవలసిన అవసరమేమి ఉందనేది వారు చెప్పాలి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ యల్ఓపి షబ్బీర్ అలీ గారు ఆ ప్రభుత్వంలో కూడా మంత్రి పదవి నిర్వహించారు. ఇప్పుడు కూడా యల్ఓపిగా గౌరవ పదవిలో ఉన్నారు. గతంలో కట్టినటువంటి 17లక్షలు లేదా 18 లక్షల ఇళ్లన్నీ బోగస్ అని మేము అనడం లేదు. నా నియోజకవర్గంలో కస్సెడు మట్టి తీయకుండా,

ఒక్క పునాది కూడా వేయకుండా వందల కొద్ది ఇళ్లు నిర్మించినట్లుగా బిల్లులు లేపారు. పోయిన అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాం. ఆ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన సిమెంటును వాడుకున్నారు, బిల్లులు లేపారు. దాని మీద ఎంక్వైరీ అయింది, జైలు పాలయ్యారు, యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఒక పార్టీనో, ఒక వ్యక్తినో విమర్శించడం కాదు. హౌసింగ్ డిపార్టుమెంటులో సరైన అజమాయిషీ/పర్యవేక్షణ లేకుండా సాచ్యురేషన్ మోడ్‌లో ఇళ్లు కట్టాలని అనుకున్నారు. సాచ్యురేషన్ మోడ్ ఎవరికి కావాలి, బీద వారికి సాచ్యురేషన్ మోడ్. కానీ బీదవాళ్ల పేరు చెప్పుకొని పెద్ద వాళ్లు కట్టుకున్నారు. నా నియోజకవర్గంలో ఒక్కొక్క వ్యక్తి పది, పదిహేను ఇళ్లు కట్టి బిల్లులు లేపుకున్నారు. జరిగినటువంటి అవకతవకల మీద ఎంక్వైరీ జరుగుతోంది. యాక్షన్ తీసుకున్నారు, కావాలంటే ఇంకా లోతుగా ఎంక్వైరీ చేస్తారు. గతంలో జరిగిన అవకతవకలు జరగకూడదనేదే గౌరవ ముఖ్యమంత్రిగారి అభిమతం. ఇది వరకే స్లాబు వేసుకున్న ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి 42వేల ఇళ్లకి పేమెంటు జరిగింది. కొన్ని వివిధ దశలలో ఉన్నాయి, రూ.1159కోట్లు వాటికి చెల్లించవలసి వస్తుందని నోటులోనే చెప్పారు. దానికి పేమెంటు జరిపించాలన్నది ముఖ్యమంత్రిగారి ఆశయం.

1.00 మ. తప్పనిసరిగా పేదవారు ఎవరైతే ఇండ్లు కట్టుకున్నారో వారికి ఎలిజిబిలిటీ ప్రకారంగా to the extent of work done పేమెంట్ చేస్తారు. ఎల్‌పి గారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్న గ్రామాల్లోనే, సికింద్రాబాద్‌లోని ఐడిహెచ్ కాలనీలోనే పనులు జరుగుతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు.

(కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న రెండు పడక గదుల నిర్మాణ ఫోటోలను సభలో చూపించడం జరిగింది)

ఇదిగో ఇవి చూడండి పనులు జరగడం లేదని కాదు. పనులు జరుగుతున్నాయి. కొన్ని బేస్‌మెంట్ లెవల్‌లో ఉన్నాయి, కొన్ని లెంటల్ లెవల్ అయినాయి. కొన్ని ఫౌండేషన్ స్థాయిలో ఉన్నాయి. ఇలా వివిధ లెవల్‌లో ఇండ్ల నిర్మాణం జరుగుతోంది. అయితే టెండర్ పిలిస్తే వస్తలేరనే విషయాన్ని నోట్‌లోనే ఒప్పుకున్నారు. మొదట్లో కొంత ఇబ్బంది వచ్చినా, తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రి గారు పేదవాడికి ఐదువందల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని ఏదైతే అనుకున్నారో, దాని ప్రకారంగా రాష్ట్రంలో నిజమైనటువంటి పేదవాడికి రాజకీయాలకి అతీతంగా ఏ పార్టీకి సంబంధం లేకుండా, ఏ మతం, ఏ కులం గానీ వాటి అన్నింటికీ అతీతంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇండ్లు నిర్మించి ఇస్తామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కేవలం రెండు పడక గదులే కాకుండా స్వగృహ, రాజీవ్ గృహకల్ప విషయం కూడా ఈ చర్చలో కలిసి ఉంది. మొట్టమొదటగా ఈ దేశ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారు మాట్లాడుతూ, ఒక రూపాయి ఖర్చు పెడితే 20పైసలు మాత్రమే క్రిందికి చేరుతుందనే విషయాన్ని చెప్పడం జరిగింది. కానీ, ఆయన బ్రతికి ఉండి చూసి ఉండి ఉంటే కనుక హౌసింగ్ విషయంలో రెండు పైసలు మాత్రమే చేరుతుందనే విధంగా తన మాటను సవరించుకునే వారేమో అని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఆ హౌసింగ్‌లో అంతపెద్ద అవకతవకలు జరిగిన మాట మాత్రం వాస్తవం.

గత పది సంవత్సరాల కంటే ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ అనే ఒక సంస్థ ద్వారా అనేకమైనటువంటి EWS, LIG, MIG నిర్మాణాలని చేపట్టి అనేక కాలనీలను నిర్మించినటువంటి సందర్భాలున్నాయి. కానీ పది సంవత్సరాల క్రిందట వచ్చిన ప్రభుత్వాలు ఆ హౌసింగ్ బోర్డుకు ఉన్నటువంటి ఆస్తులను అమ్ముకోవడం ఆ ఆస్తులను తమ ఆస్తులుగా మార్చుకోవడం మీద పెట్టినటువంటి దృష్టి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆ లోయర్ మిడిల్ క్లాస్ మీద గానీ, Economically weaker sections మీద కానివ్వండీ, lower middle class వారికి కానివ్వండీ ఒక్క ఇల్లైనా నిర్మించాలనే దృష్టి గత పది సంవత్సరాలుగా ఏమాత్రం పెట్టలేదనేది వాస్తవం.

ఆ తరువాత రాజీవ్ స్వగృహ అనే ఒక కొత్త పథకంతో రావడం జరిగింది. ఈ రాజీవ్ స్వగృహ అనేది ఈ దేశ చరిత్రలోనే ఒక బోగస్, ఈ దేశ చరిత్రలో ఇంతకు మించినటువంటి అవినీతి కుంభకోణం ఇంకొకటి లేదు. ఈ రాజీవ్ స్వగృహ పేరిట ఆనాడు హైదరాబాద్ మరియు వివిధ ప్రాంతాల్లో నిర్మాణాల్ని మొదలు పెట్టారు. నేను కూడా దాదాపు 25 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో ఆర్కిటెక్ట్‌గా ఉంటూ నిర్మాణ రంగంలో ఉన్నటువంటి వ్యక్తిగా చెబుతున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇక్కడే ఒక ప్రాజెక్టును ప్రారంభిస్తే స్వగృహ పేరు మీద నిర్మాణం చేపడితే ఆరోజు వారు ఫిక్స్ చేసిన మార్కెట్ వ్యాల్యూ రూ.2,300/- ఉంటే ప్రక్కనే ప్రైవేటు బిల్డర్స్ అమ్మేటువంటి మార్కెట్ వాల్యూ రేటు రూ.1650/- ఉన్నది. ఈ విషయాన్ని ఈరోజు నేను చెప్పడం లేదు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా ఉండి, కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా మాట్లాడుతూ, ఆరోజు

కూడా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఫ్లోర్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. కావాలంటే గౌరవ సభ్యులు రికార్డులోంచి తీసుకోవచ్చు.

నిజామాబాద్ జిల్లాలో ఇదే రాజీవ్ స్వగృహ పేరుమీద రూ.500కోట్లతో టెండర్ పిలిచారు. అందులో వచ్చిన ఏకైక టెండర్ నాది. నాకెందుకు టెండర్ ఇవ్వలేదు. ఏ ఇదికి నేను ఒప్పుకోలేదు, ఏ ఆత్మవంచనకు నేను ఒప్పుకోలేదో, ఎందుకు టెండర్ ఇవ్వలేదో నాకు తెలుసు గానీ, ఈరోజు ఇటువంటి విషయాలు బయటపెట్టి ఈరోజు దొంగలనేటువంటి దొంగల విషయాలు బయటపెట్టడానికి నేను సిద్ధంగా లేను.

ఈరోజు ఆ దొంగలుగా వర్ణించేటువంటి దొంగతనాల్ని ఆరోజు చేసినటువంటి దౌర్భాగ్యపు విషయాలన్నింటినీ ప్రస్తావించేందుకు నా దగ్గర అమ్మ సంగతి మేనమామకు ఎరుక అని, వారు చేసిన అవినీతి సంగతి, బాగోతాల సంగతి పూర్తిగా తెలిసినటువంటి వాణ్ణి. ఇదే ఎల్‌ఓపి గారిని ఆ ఎల్‌ఓపి స్థానంలో కూర్చోబెట్టడానికి.......

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి వ్యక్తిగత ఆరోపణలకి అవకాశం లేదు.

శ్రీ టి. భానుప్రసాద రావు : వారు చేసినటువంటి ఆరోపణలకు మాత్రమే సమాధానం ఇస్తున్నాను. ఇదే ఎల్‌ఓపి గారిని ఆ ఎల్‌ఓపి స్థానంలో కూర్చోబెట్టడానికే, ఆరోజు కాంగ్రెస్ సభ్యులుగా ఉన్నటువంటి మేము జరిగినటువంటి అవినీతికి వ్యతిరేకంగా ఈ పార్టీలో ఇక మేము ఉండలేము. ఇలాంటి భ్రష్టుపట్టినటువంటి పార్టీలో ఉండలేమని ఆరోజు మేము పార్టీ మారాము. అంతేగానీ ఎటువంటి ఇది కాదు. వారన్నట్లుగా ఇక్కడేదో మాకు సంచులు వస్తాయని ఇక్కడికి రాలేదు. ప్రజలకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో, ఈ ప్రభుత్వం చేపడుతున్న విధానాల పట్ల నమ్మకంతో ఇక్కడికి రావడం జరిగింది.

అంతేకానీ, ఈ రోజు ఏ హౌసింగ్ బోర్డు విషయంలో మాట్లాడుతున్నారో, ఒక్కమాట మాట్లాడే ముందు ఆలోచించుకోవాలి. ఎదుటి మనిషికి ఒక వేలు చూపెడితే, మూడు వేళ్ళు మన వైపు చూపెడతాయనేటటువంటి విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలని చెపుతున్నాను. ఈరోజున హౌసింగ్ బోర్డుని పూర్తిగా అవినీతి స్థాయికి తీసుకుపోయి ఎవరైతే ప్రభుత్వ భూములను అమ్ముకున్నారో ఆ వ్యక్తే మీ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారు. ఇంక వారేమి నీతులు చెపుతున్నారు అధ్యక్షా? అటువంటి వారిని వారి పార్టీకి అధ్యక్షులుగా పెట్టుకుని ఇంకా మాకు నీతులు చెపుతున్నారా? ఆరోజున మీరు హిందూ ప్రాపర్టీస్‌కి కానివ్వండి, రాంకీ టవర్స్ కానివ్వండీ, హైదరాబాద్‌లో ఉన్నటువంటి అనేకమైనటువంటి ప్రైవేటు బిల్డర్స్‌కి అడ్డగోలుగా హౌసింగ్ బోర్డుకు సంబంధించిన భూములను అప్పచెప్పిన విషయం ఈ రాష్ట్రప్రజలకు తెలియదని అనుకుంటున్నారా? కళ్ళు మూసుకుని పాలు త్రాగినంత మాత్రాన ఈ రాష్ట్రప్రజలకు ఇక్కడ జరుగుతున్నటువంటి భూముల పందేరం గురించి తెలియదని అనుకుంటున్నారా? అని అడుగుతున్నాను. దయచేసి . . . .

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి హౌసింగ్‌కు సంబంధించిన అంశాల గురించి మాట్లాడండి.

శ్రీ టి. భానుప్రసాద రావు : నేను హౌసింగ్‌కు సంబంధించే మాట్లాడుతున్నాను. హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కూడా హౌసింగ్‌కు సంబంధించినవే. నేను మాట్లాడుతున్న అంశాలన్నీ ఈ హౌసింగ్‌కు సంబంధించినవే. నేను హౌసింగ్‌కు సంబంధించిన అంశాలనే మాట్లాడుతున్నాను. నేను మాట్లాడేది హౌసింగ్ బోర్డుకి సంబంధించిన ఆస్తులను ఆరోజున ఏ విధంగా అమ్మారనే అంశాల గురించే మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, అనేక సందర్భాలలో జరుగుతున్న అవినీతినంతటిని మన ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వాలు సామాన్యుడికి కేవలం 20 శాతమే ఇచ్చి, మొత్తం మేమే కట్టించామనే ప్రకటనలతో మభ్యపెట్టినటువంటి పరిస్థితులను చూసి, లేదు సామాన్యులకు మనమే ఇళ్ళు కట్టించాలనే ఉద్దేశంతో ఒక మంచి లక్ష్యంతో ముందుకు వచ్చి రెండు పడక గదుల ఇళ్ళను నిర్మించి ఇస్తున్నారు. దాదాపు 70 సంవత్సరాల పాటు మరొక పార్టీ లేకుండా పోయింది. కానీ, ఆ పార్టీ, ఈ పార్టీ కలిసి రెండూ అధికారాన్ని పంచుకున్న సందర్భాలలో అనేకసార్లు పేదవారికి పూర్తిస్థాయిలో ఇళ్ళను నిర్మించి ఇవ్వలేకపోయినటువంటి వాళ్ళు ఈరోజున కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే అధికారంలోకి వచ్చిన క్రొత్త పార్టీ, క్రొత్త రాష్ట్రం అధికార మార్పిడే కాకుండా, ఒకటిన్నర సంవత్సరాల కాలం పాటు కనీసం పూర్తి అధికారులు లేనటువంటి పరిస్థితి ఉన్నది. ఇంకా అధికారుల విభజన కూడా పూర్తి కాలేదు.

కనీసం రెండున్నర సంవత్సరాల కాలం పాటు ఏ శాఖను తీసుకున్ననూ అంటే హౌసింగ్ బోర్డుకు సంబంధించిన శాఖ అయినా, మరే శాఖనూ తీసుకున్నా కూడా పూర్తిస్థాయిలో అధికారుల విభజన కాలేదు. అయినా కూడా ఇటువంటి పరిస్థితులలో దాదాపు 14,000లకు సంబంధించిన ఇళ్ళు ఇప్పటికే ప్రారంభించబడడం అనేది నిజంగా మామూలు విషయం కాదు. ఈ రోజున దాదాపు 2,60,000 ఇళ్ళకు సంబంధించిన భూసేకరణ జరగడం, వాటన్నింటినీ

కూడా ఐడెంటిఫై చేయడం, వాటికి సంబంధించిన టెండర్లను పిలవడమనేది కూడా సామాన్యమైన విషయం కాదు. ఎవరైనా చెప్పడానికి ఎన్నైనా చెప్పవచ్చు. సూక్తులు ఎన్నైనా కూడా చెప్పడానికి అవకాశం ఉంది. కానీ, ఆ సూక్తులు చెప్పే ముందు మనం గడిచిన 5 సంవత్సరాలలో ఏ ఏ పనులు చేశాము? పేద ప్రజలకు ఏమి చేశామనే విషయాలను అందరూ ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంటుంది.

ఈరోజున మన రాష్ట్రంలో రెండు పడకల గదుల ఇళ్ళ నిర్మాణ విషయంలో ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమిటనేది నేటి సామాన్య పౌరునికి పూర్తి అవగాహన ఉన్నది. ఈ ప్రభుత్వం ఏ వైపుకు అడుగులు వేస్తున్నది, ఎటువైపు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి అనే వాటికి సంబంధించి కూడా ప్రజలకు పూర్తి అవగాహన ఉన్నది. తప్పనిసరిగా టెండర్లు రావడం లేదు, మేము ఆశించిన స్థాయిలో పూర్తిగా రావడం లేదని చెప్పడానికి కూడా ధైర్యం ఉండాలి. అటువంటి ధైర్యం, అటువంటి వాస్తవాలను ప్రజల ముందు ఉంచేటటువంటి ప్రభుత్వం ఈ తెలంగాణ ప్రభుత్వం. ఎప్పటికప్పుడు వాస్తవాలను దాస్తూనో, కనుమరుగు చేస్తూనో ఏవో విషయాలను ముందు పెట్టే ప్రభుత్వం కాదు ఇది. వాస్తవాలను వాస్తవంగానే ఈరోజున ప్రజెంట్ చేయగలుగుతున్నాము కాబట్టి, మేము వాస్తవాలను చెప్పగలుగుతున్నాము. ఈరోజున అనేకమైన ఇబ్బందులున్నప్పటికీ కూడా వాటన్నింటిని ఒకదానితో ఒకటి అధిగమించుకుంటూ ముందుకు పోతున్న పరిస్థితులు ఉన్నాయి. నాకు ఈ రంగంలో కొంత అనుభవం ఉన్నది కాబట్టి తమ ద్వారా నేను కూడా ప్రభుత్వానికి మీద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

అలాగే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటి Prime Minister Awas Yojana అనే పథకాన్ని ఒకటి ప్రవేశపెట్టడం జరిగింది. ఈరోజున రెండు పడకల గదులు ఇళ్లు కానీ, ఫ్లాట్లు కానీ మనమనుకుంటున్న 5, 6 లక్షల రూపాయలతో ఇళ్ళు కానీ, ఫ్లాట్లు కానీ వాటిల్లో మనం నిర్మాణం చేయలేకపోయిన పరిస్థితులు ఉండవచ్చు. లేదంటే, లబ్ధిదారులు ముందుకు వచ్చి మీరు రూ.5,60,000 కాదు, నేను మరొక రూ.3,00,000లు భరిస్తాను, రూ.9,00,000లతో కట్టివ్వమని అంటే ఈరోజున ఆ మూడు లక్షల రూపాయలకు సంబంధించి ప్రైమినిస్టర్ ఆవాస్ యోజన కార్యక్రమంలో లబ్ధిదారుడు లోన్ తీసుకున్నా కూడా అతనికి కేవలం మూడు శాతం వడ్డీ మాత్రమే లోన్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ఆ విషయాన్ని కూడా మన ప్రభుత్వం దృష్టిలో పెట్టుకునే అవకాశం ఉందని, తద్వారా భవిష్యత్తులో మరింత మంది కాంట్రాక్టర్లు టెండర్లు వేయడానికి ముందుకు వస్తారని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మరొక విషయం ఏమిటంటే, ఇది అందరికీ తెలిసినటువంటి వాస్తవమే. ఒక ఇంజనీరింగ్ నిర్మాణంలో తప్పనిసరిగా ఒక బిల్లు రావాలంటే వాటి ప్రొసీజర్లు అందరికీ తెలిసిన విషయమే. మన సిస్టంలో ఉన్న విషయాలన్నీ అందరికీ తెలిసినవే కాబట్టి, ఇక్కడ కేవలం రెండు, మూడు శాతం లాభంతో ఒక కాంట్రాక్టరు ముందుకు వచ్చి చేయాలంటే, వాటన్నింటిని ఈ సిస్టంలో ఎదుర్కోవడం కష్టం కాబట్టి, వాటన్నింటిని మనం పూర్తిగా సరిదిద్దుకునే అవకాశం ఉందని తమ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈరోజున అర్బన్ ఏరియాస్‌లో ముఖ్యంగా జిహెచ్ఎంసి లాంటి ప్రాంతాల్లో జెఎన్ఎన్‌యుఆర్ఎంల ద్వారా ఇళ్ళ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. కానీ, ఎక్కడో నగరం బయట ఇస్తే, కొంతమంది ఇళ్ళల్లో పనిచేసుకునే వారికి అక్కడికి వెళ్ళి రావడం పాజిబులిటీ కాదు. కాబట్టి, కొంతమంది అక్కడ ఇళ్ళకు మారడానికి కూడా సిద్ధంగా లేనటువంటి పరిస్థితి ఉన్నది.

కాబట్టి, నగరం నడిబొడ్డున వారి నివాసాలు ఉండే ప్రాంతాలలోనే వారికి ఇళ్లు కావాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు. అటువంటి స్లమ్ ఏరియాల అభివృద్ధి కొరకు ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రత్యేక పథకాలను కూడా తీసుకురావడం జరిగింది. అదేరకంగా మన ప్రభుత్వం కూడా జిహెచ్ఎంసి ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు చేయడం జరిగింది. ఆ ప్రయత్నాలను ఇంకా ముమ్మరం చేసి, ఈరోజున స్లమ్ ఏరియాలలో ఉన్న ప్రజలను కూడా ఒప్పించి, వారిలో ఒక విశ్వాసాన్ని కల్పించి, ఆ ప్రాంతాలను కూడా రెండు పడకల గదుల నిర్మాణాల వలే తీర్చిదిద్దాలని తమద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈరోజున తెలంగాణ ప్రభుత్వం అట్టడుగున ఉన్నటువంటి పేద ప్రజలకు సంబంధించిన రెండు పడకల గదులను నిర్మించి ఇస్తున్నారో, అలాగే, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి, క్రింది తరగతి ప్రజల గృహాల నిర్మాణానికి కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో చాలా ఈడబ్ల్యుఎస్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ నిర్మించిన గృహాలు ఉన్నాయి. ఈరోజున వాటి విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుసు. అలాగే, లింగంపల్లిలోని గృహాలు ఏవిధంగా ఉన్నాయో మనం చూశాము. అలాగే, ఈసిఐఎల్ దగ్గర కూడా గృహాలను నిర్మించి ఇచ్చారు. అవి

ఈనాడు ఏ విధంగా అభివృద్ధి చెందాయో చూశాము. అలాగే, ఈ ఈడబ్ల్యుఎస్, ఎల్ఐజి, ఎంఐజి వంటి గృహాలకు సంబంధించి కూడా కొంత దృష్టి పెట్టి అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. తమ ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులను ఎక్కడా ఎటువంటి రిమార్క్స్ రాకుండా, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

## IV. ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that the following Bills will be taken up by the Council on Wednesday, 28-12-2016 and the amendments to the bills will be taken up upto 5.00 p.m. today.

1. The Telangana Payment of Salaries and Pension and Removal Disqualification (2nd Amendment) Bill 2016 (LA Bill No. 13 of 2016)

2. The Telangana Districts Formation (Amendment) Bill, 2016 (LA Bill No. 14 of 2016)

3. The Karimnagar Metropolitan Area Police Bill, 2016 (LA Bill No 15 of 2016).

4. The Nizamabad Metropolitan Area Police Bill, 2016 (LA Bill No. 16 of 2016)

5. The Ramagundam Metropolitan Area Police Bill, 2016 (LA Bill No. 17 of 2016)

6. The Siddipet Metropolitan Area Police Bill, 2016 (LA Bill No. 18 of 2016)

7. The Telangana Municipal Laws and Urban Development Authorities Bill 2016 (LA Bill No. 20 of 2016)

8. Sri Venkateshwara Veterinary University (Amendment) Bill, 2016 (LA Bill No. 21 of 2016)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : రేపు బిల్సు తీసుకుంటున్నారు, మాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ, నేను అనేదేమిటంటే, ఆ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను ఒకటి, రెండు రోజుల ముందుగానే షార్ట్ డిస్కషన్‌లో వచ్చే ఆ అంశాల గురించి చెబితే మేము వాటిని అధ్యయనం చేయడానికి, ప్రిపరేషన్‌కు కొంత సమయం ఉంటుంది. మాకు ప్రశ్నోత్తరాల సమయంలో కూడా కేవలం 10 లేక 20 నిమిషాలకు ముందు ఇస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : రెండు రోజుల ముందే పంపిస్తున్నారు...

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : లేదు సార్, మాకు రావడం లేదు. ఈరోజున కూడా చాలా ప్రశ్నలను మేము సభలోకి వచ్చిన తరువాత అడిగితే, వాటిని ఇవ్వడం జరిగింది. మాకు ప్రశ్నలు మెయిల్‌లో వస్తున్నాయి. కానీ, వాటి జవాబులు రావడం లేదు. నాకు ఒక ప్రశ్నకు సంబంధించి అంటే ఐ అండ్ పిఆర్‌కు సంబంధించిన ప్రశ్నకు గల జవాబు ఈరోజు ఉ.9.30 వరకు కూడా రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : వాటి గురించి నేను మాట్లాడతాను.

## లఘు చర్చ (కొనసాగింపు)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఈ హౌసింగ్ డిస్కషన్‌లో మాట్లాడుతూ, మా మిత్రులు శ్రీ టి.భానుప్రసాద రావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రాజీవ్ గృహకల్ప మొదలైన వాటిల్లో ఏవో లోపాలు జరిగాయని అంటున్నారు. మేము ఏమంటున్నామంటే – ఇప్పటికి దాదాపు రెండున్నర సంవత్సరాల కాలం అయింది. అధికారం మీ చేతుల్లో ఉంది. మిమ్మల్ని ఎవరు ఎంక్వైరీ చేయవద్దని అంటున్నారు, ఆ దోషులను పట్టుకోవద్దని ఎవరైనా అంటున్నారా? అటువంటి వారిని పట్టుకోమని మేమే మీకు సపోర్టు చేస్తున్నాము. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే అటువంటి వారిని పట్టుకొమ్మని, వారిపై తగిన చర్యలు తీసుకోమని మేమే చెపుతున్నాము. కానీ, ఆయన ఇంకో మాట ఏమన్నారు అధ్యక్షా – as I am contractor నిజామాబాద్ జిల్లాలో దాదాపు రూ.500కోట్లకు నేను కాంట్రాక్టులో పాల్గొన్న తరువాత కూడా నాకు ఇవ్వలేదంటే as a contractor, as a MLCగా ఉండకూడదు. ఎందుకంటే ఎంఎల్ఏ కానీ, ఎం.ఎల్.సి. కానీ ఎవరైనా పోటీ చేసే ముందు . . . . .

శ్రీ టి. భాను ప్రసాద రావు(మైకు లేకుండా) : నేను అలా అనలేదు అధ్యక్షా. . . .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, రికార్డు చూసుకోమనండి. అటువంటి పదం వాడితే వారు డిస్‌క్వాలిఫై అవుతారు. కాబట్టి, అటువంటి పదం వాడకూడదు. ఇప్పటికి కూడా నేను చెపుతున్నాను. ఆ మాటలను విత్‌డ్రా చేసుకోమనండి. అది రికార్డులలోకి కూడా పోయింది. ఆ రికార్డును పట్టుకుని ఎవరు కోర్టుకు పోయినా డిస్‌క్వాలిఫై అవుతారు. అధ్యక్షా, నేను ఆయన మంచి గురించి చెబుతున్నాను. నేను కూడా కాంట్రాక్టరుగా ఉన్నాను. నేను 1989లో ఎంఎల్ఏగా పోటీ చేసినప్పుడు నా వ్యాపారంలో నష్టపోయాను. నేను విత్‌డ్రా చేసుకుని సరెండర్ చేసి, రాజీనామా చేసి, తరువాత ఎం.ఎల్.ఏ.గా పోటీ చేశాను. ఇది ఒక క్లాజ్‌లోనే ఉంది.

ఆయన ఏమన్నారంటే నేను కాంట్రాక్టరుగా రూ.500కోట్లు గల కాంట్రాక్టులో పాల్గొన్నాను. నాకు ఇవ్వకుండా వేరొకరికి ఇచ్చారని అన్నారు. ఆయన ఇందులో సభ్యుడు కాబట్టి, ఆయన మంచి గురించే చెపుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుడే. పెద్దపల్లి నుంచి పోటీ కూడా చేశారు. ఇప్పుడేమో పార్టీ మార్చాడు. పార్టీ మార్చిన

తరువాత ఏదో ఒక ఆరోపణలు పెట్టాలి కాబట్టి, అంటున్నారు. ఇక ఈ పార్టీ మార్చే వాళ్ళ మాటలకు పెద్ద వాల్యూ లేదు సార్.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : (స్థానిక సంస్థలు – నల్గొండ) అధ్యక్షా, ఇది చాలా మంచి అంశం. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణం పనులు చేపడుతామన్న హామీని ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఎంతవరకు వచ్చింది అని ప్రతిపక్ష సభ్యులుగా ప్రజల తరఫున అడిగే అధికారం మాకు ఉంటుంది. నేను సభకు రావడం ఇది రెండోసారి. గత సమావేశంలోను, ఇప్పుడు వస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ టి. భానుప్రసాద రావు మాట్లాడుతూ, గత పదేండ్ల నుండి పాలకులు అలా చేశారు, ఇలా చేశారని అంటున్నారు. రెండున్నర సంవత్సరాల పాటు అన్న విషయాన్ని మా ఎల్.ఓ.పి. గారు చెప్పారు, మీరు అధికారంలో ఉన్నారు, సమగ్ర సర్వే చేయించారు.

మిస్టర్ ఛైర్మన్ : రాజగోపాల్ రెడ్డి గారు, హౌసింగ్ మీద చర్చ జరుగుతున్న సందర్భంగా సభ్యులు ఎవరైతే వారి పేర్లు ఇచ్చారో, ఆ లిస్టు ప్రకారంగా చర్చ వస్తుంది గానీ, పార్టీ సభ్యుడిగా మీ పేరు రాలేదు. దయచేసి మీరు కూర్చోవలసిందిగా కోరుతున్నాను. ఏదైనా చెబితే ఒక్క నిమిషంలో చెప్పాలి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికైనా ప్రభుత్వం ఆచరణకు అమలు గానీ హామీలిచ్చాం క్షమించండి అని రెండు పడకల గదుల విషయంలో చెబితే ప్రజలు మిమ్మల్ని వదిలి వేస్తారు. లేదంటే ప్రజాకోర్టులో మీరు శిక్షకు సిద్ధంగా ఉండాలని మేము చెబుతున్నాము. అధ్యక్షా వారు మామీద ఇంకా ఎందుకు అంటున్నారు.

1.20 మ. శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, 2014 సంవత్సరం సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి దిమ్మ తిరిగే విధంగా తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారు. ఆ తీర్పుతో వారి మైండు బ్లాంక్ అయిపోయింది. అలా మరచిపోతే ఎట్లా రాజగోపాల్‌రెడ్డిగారు? వారి బ్రతుకే *** వారి జీవితమే అవినీతి, వారి వ్యవహారమే అక్రమాలు. వారు మా ప్రభుత్వం గురించి మాట్లాడే వాళ్లా?

(అంతరాయం)

ఈరోజు దేశంలో అవినీతి, అక్రమాలకు పేటెంట్ ఎవరికైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీకి మాత్రమే. దేశంలో రాజకీయాలను, పరిపాలన, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించి ఇవ్వాళ వారు పునీతులుగా మాట్లాడితే ఎవరు నమ్ముతారు? తెలంగాణ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నది. ప్రజలకు మేము జవాబుదారీ. కాబట్టి తప్పకుండా వారికి సమాధానం చెబుతాం. అవినీతిలో కూరుకుపోయిన వాళ్లు, తెల్లవారితే కోర్టుల చుట్టూ తిరిగే వాళ్లు, సిబిఐ ఛార్జ్‌షీట్లను ఎదుర్కొనే వాళ్లు... వారా మా ప్రభుత్వం గురించి మాట్లాడేది? ఢిల్లీ, హైదరాబాద్, నల్గొండలలో స్కాములు, ఇంట్లో స్కాములు, బయట స్కాములు. వారికి మా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి, మ్యానిఫెస్టోలో పొందుపరచిన ప్రతి అంశానికి కూడా తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : పొంగులేటి సుధాకర్ రెడ్డిగారూ, నేను మాట్లాడుతున్నప్పుడు మీరు కూడా మాట్లాడుతుంటే ఏమన్నట్లు? దయచేసి సభ్యులు కూర్చోవాలి. ఎల్ఓపిగారు ఏం పద్ధతి ఇది? నాకేమి అర్థం కావడం లేదు. మీ వాళ్లను కూర్చోమని చెప్పండి.

ఒకటవది – సభను ఎవరో ఒకరం అదుపు చేద్దామనికానీ, అదుపులోకి తీసుకుందామనికానీ ఎవరు ప్రయత్నం చేసినా నేను వారికి మాట్లాడే అవకాశం ఇవ్వదలచుకోలేదు.

రెండవది – *** అనే పదం సభలో ఎవరూ వాడరాదు. మంత్రి గారితో సహా ఎవరూ ఈ పదం వాడడానికి వీలులేదు. ఇటువంటి పదాలను రికార్డుల నుండి తొలగించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఏ చర్చకైతే పరిమితమయ్యామో ఆ చర్చకు పరిమితం కావాలి, ఇంకా వేరే ఫార్మ్‌లో మాట్లాడాలనుకుంటే మీకు కావల్సినంత సమయం ఇస్తాను. కానీ చర్చకు పరిమితమై మాట్లాడవలసిందిగా గౌరవ సభ్యులకు నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మమ్ములను ఉద్దేశించి అవినీతి బ్రతుకులు అనే మాటను మాట్లాడారు. అటువంటి పదాలు హౌస్‌లో ఉండొచ్చా అధ్యక్షా? తెలంగాణ ఇచ్చినందుకు ఇటువంటి మాటలు మాట్లాడవచ్చా అధ్యక్షా?

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నేను కాంట్రాక్టర్‌గా మెంబర్ అవ్వడానికి వీలు లేదని వారు అన్నారు. ఆ విషయం నాకు కూడా తెలుసు. 2008 సంవత్సరంలో టెండరు వేయడం జరిగింది. నా జీవితంలో 1991 సంవత్సరంలో నేను ఆర్కిటెక్టు ప్రొఫెషన్ టేకప్ చేసిన తర్వాత నేను వేసిన ఏకైక

*** Expunged as ordered by the Chair.

*** Expunged as ordered by the Chair.

لوگ بہت پریشان ہیں، اور جو گھر آپ دینے کا وعدہ کئے ہیں، آپ کو نہ صرف اس میں بلکہ GHMC election میں بھی آپ کی سب سے بڑی main promise جو تھی وہ یہی تھی کہ آپ لوگوں کو گھر دیں گے۔ تو آج لوگ بہت امید لگائے بیٹھے ہیں کہ ان گھروں کا کب ہوگا۔ تو میں کہنا چاہوں گا کہ اگر آج آپ اس ایوان میں جو discussion آیا ہے، اس کے ذریعہ عوام تک اس چیز کو پہنچا سکتے ہیں کہ clear cut plan بنائیے، کیسے کام شروع ہوگا، کتنے دن میں ہوگا، جیسے میں نے کہا کہ آج لوگوں کی بہت توقعات بڑھی ہوئی ہیں۔ آپ نے حال ہی میں اور کمشنر GHMC نے بھی اعلان کیا تھا، slums میں 18 جگہوں کو identify کئے تھے، جس میں گوشہ محل، صنعت نگر، سکندرآباد، نامپلی، کاروان، سکندرآباد کنٹونمنٹ کا علاقہ ہے، مشیرآباد، ملک پیٹ۔ میں پوچھنا چاہوں گا کہ اس میں چندرائن گٹہ ہے، یاقوت پورہ ہے۔ چندرائن گٹہ میں کافی سرکاری زمینات ہیں۔ وہاں پر ہمارے ایم ایل اے نے کافی محنت اور کوشش کرکے سرکاری زمینات کو بچایا ہے۔ آپ وہاں پر ان چیزوں کو لا سکتے ہیں۔ لیکن آپ نے clarity سے اس میں کچھ نہیں کہا کہ کتنے یہاں پر گھر بنیں گے، کتنی جگہ identify کی گئی ہے۔ جب آپ جواب دیں گے تو میں توقع کرتا ہوں کہ آپ clarity کے ساتھ جگہوں کو identify کریں گے، اور اس میں کتنے گھر بنیں گے، وہ زیادہ اہم ہے کہ آپ اس چیز کو بتائیں۔ اور اس سے ہٹ کر جو بنانے والی کمپنیاں ہیں، نہ ان کا تقرر ہوا ہے، نہ ان کو کوئی کام دیا گیا، لیکن سمنٹ کمپنیوں کے ساتھ میں۔۔۔ یہ بات میڈیا میں بھی آئی ہے قریب 32 companies نے ایک ریٹ طئے کرکے آپ کو قریب لاکھوں میٹرک ٹن سمنٹ دینے کا agreement کیا ہے۔ تو پتہ نہیں یہ کہاں تک صحیح ہے۔ میڈیا رپورٹ ہے، لیکن ان تمام چیزوں کو آپ کو دیکھنا ہے کہ کیسے اس کو اور کتنا جلدی یہ کام کیا جا سکتا ہے۔ اور اس میں ایک اور چیز جو ہے، جس کا یہاں ذکر نہیں ہے، مرکزی حکومت کی جو اسکیم جس کے تحت ہم کو پتہ چلا تھا کہ through media کہ 678 crores have been sanctioned and approved for Pradhan Mantri Housing and Urban Poverty Alleviation. Under that 73 projects have been sanctioned, and 45,000 houses have been built for economically weaker sections in 19 cities and towns of Telangana. تو کہاں تک اس کا progress ہوا ہے، اس میں ریاست کا جو share رہے گا وہ کتنا رہے گا، اور پھر ان تمام جگہوں پر یہ کام کب تک شروع ہوگا۔ یہ آپ کا ہاؤزنگ کا جو flagship programme ہے، یا اس سے ہٹ کر ہوگا یا اس میں include کیا گیا ہے، کس طریقہ سے یہ کام ہوگا، اس کے بارے میں بھی clarity کی ضرورت ہے، اور پھر آخری میں میں یہی کہوں گا کہ آپ نے لوگوں میں ایک بہت بڑی امید جگائی ہے کہ آپ ان Two Bedroom houses کے ذریعہ غریب کے سر پر ایک چھت دیں گے تو پھر آپ کو جلد سے جلد یہ کام کرنا چاہئے۔ آج GHMC elections ہو کر ایک سال گزر چکا ہے، لوگ آپ سے توقع لگائے بیٹھے ہیں کہ جلد سے جلد یہ کام ہو۔ میں امید کرتا ہوں کہ یہ اچھا کام جو سی ایم صاحب نے سوچا، اس کو عملی جامہ پہنایا جائے گا اور اس کو جلد سے جلد implement کیا جائے گا اور اس کو میں اپنی پارٹی کی طرف سے اس کو پورا support کرتا ہوں۔ اس پروگرام میں ہم کو بھی اس چیز کا شدید احساس ہے کہ شہر حیدرآباد کے اندر غریبوں کے لئے گھروں کو بنایا جائے اور ہم اس میں ہماری جماعت MIM کی طرف سے پورا تعاون کریں گے۔ آپ نے مجھے موقع دیا اس subject پر بات کرنے کا، آپ کا بہت بہت شکریہ چیرمین صاحب۔

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు బలహీన వర్గాల వారికి డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని మన గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకురావడం జరిగింది. ఏ వ్యక్తి అయినా ఒక చోటుకి చేరాలంటే సంకల్పం ఉండాలి. ఆ సంకల్పం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉందనే మాట నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో సర్వే చేసిన తరువాత బలహీన వర్గాలకు ఎన్ని ఇళ్లు కావాలనే ఆలోచన చేసి, పది లక్షల ఇళ్లు అయితే బాగుంటుందనే నిర్ణయంతో ప్రతి సంవత్సరం రెండు లక్షల చొప్పున ప్రజలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

రెండు సంవత్సరాలు అయింది కానీ ఇంకా ఫలితాలు రాలేదని వారు మాట్లాడొచ్చు. మొదటి సంవత్సరం చూసుకుంటే ప్రభుత్వం సరిచేసుకోవడానికి సమయం పట్టింది. ఆనాడు అధికారులు లేకపోవడం ఒక సమస్య. అందువల్ల అన్ని సమస్యలను గమనిస్తూ, రెండవ సంవత్సరం పనులు మొదలు పెట్టడం జరిగింది. ఇప్పుడు ఫలితాలు కనబడుతున్నాయి. ఇంకా మూడు సంవత్సరాలలో అనుకున్న టార్గెట్‌కు చేరుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. కానీ కొంతమంది కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కాబట్టివారిని పిలిపించి రోజు వారీగా సిమెంటు, ఇసుక ధరలు తగ్గించి ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం జరిగింది. అందుకు ఈ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అలాగే విమర్శలనేవి గొప్పవి కాదు. ఒకరికి ఒకరు విమర్శలు చేసుకుంటే, వారు మాట్లాడేది మాకు వినబడదు, మేము మాట్లాడేది తమకు వినబడదు. నేను ఒక్క మాట మాత్రం ఎల్‌ఓపి గారికి చెప్పదలచుకున్నాను. నిందించడం మంచిది కాదు.

1.40 మ. నిజానికి ప్రభుత్వానికి తెలుపవలసిన బాధ్యత వారిపై ఉంది. ఎన్ని విషయాల గురించి చెప్పదలచుకుంటే అన్ని విషయాలనూ చెప్పమనండి. విమర్శలతో పనులు కావని మేము తెలియజేస్తున్నాము.

ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. కొన్ని గృహాలకు చెందిన పథకాలలో అభివృద్ధి జరగలేదనే మాట ప్రజలలో ఉంది. ప్రోగ్రెస్ వచ్చే విధంగా పని చేయవలసిన అవసరం ఎంతైనా

ఉంది. ఇతర ప్రాంతాలవారు కూడా హైదరాబాదుకు వచ్చి స్థిరపడ్డవారు చాలా మంది ఉన్నారు. వారికి ఇళ్లు లేక బాధపడుతున్నారు. హైదరాబాదుకు చుట్టుప్రక్కల ఉన్న మేజర్ గ్రామ పంచాయితీలను మున్సిపాలిటీలుగా చేశాం. కొన్ని హెచ్‌యండిఎలో కలపడం వలన జిహెచ్‌యంసీ పరిధి బాగా పెరిగింది. ఆ ప్రాంతంలో ఎక్కువ ఇళ్లు కట్టే అవకాశం ఉంది.

హైదరాబాదులో స్థలాలు దొరకడం కష్టంగానే ఉంది. అయినప్పటికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. జీహెచ్‌యంసీలో కొంత భాగం మా మెదక్ జిల్లాలో ఉంది. ఆ ప్రాంతంలో ఉన్న వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వవలసిన అవసరం ఉంది. కానీ, అటువంటి కార్యక్రమాలు చేపట్టలేదు. అక్కడ ప్రభుత్వానికి చెందిన భూములు ఉన్నాయి. వాటి మీద శ్రద్ధ పెట్టి గృహ నిర్మాణాలు చేపడితే ప్రజలలో తెలంగాణ పట్ల ఇంకా విశ్వాసం పెరుగుతుందని తెలియచేస్తున్నాను.

అదే విధంగా మరొక విషయాన్ని కూడా తెలియజేయాలనుకుంటున్నాను. కాంట్రాక్టర్ రాకపోవచ్చు, డబ్బులు సరిపోకపోవడం వంటి అనేక ఇబ్బందులు ఉన్నాయి. తక్కువ శాతం వడ్డీకి ఇళ్ల నిర్మాణానికి బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. కాబట్టి లబ్ధిదారులు ఒప్పుకుంటే ఆ లోను కూడా తీసుకొని తొందరగా పూర్తి అయ్యేటువంటి అవకాశాన్ని కల్పించాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

నిజానికి 60 సంవత్సరాలలో చేయలేకపోయారు. మా ప్రభుత్వం వచ్చి కేవలం రెండున్నర సంవత్సరాలు మాత్రమే కావస్తున్నది. మేము 5 సంవత్సరాలలో చేయగలుగుతామా? లేదా అనేది చూసి, చేయలేకపోతే అప్పుడు వేలెత్తి చూపండి. వద్దనడం లేదు. మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: హౌసింగ్ విషయంపై స్వల్ప వ్యవధి చర్చను మిగతా నలుగురు సభ్యులతో రేపు కొనసాగిద్దాం. ప్రభుత్వం రేపు సమాధానం చెబుతుంది.

28.12.2016, బుధవారం ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం కావడానికి సభను వాయిదా వేయడమైనది.

(The House, then adjourned at 1.44 p.m. to meet again at 10.00 a.m. on wednesday, 28th December, 2016)

☺☺☺

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and Printed at  the Assembly Press, Public Gardens, Hyderabad.”